# ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

**అరకులోయ పెన్ పవర్ ఆగస్టు 04**

ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయాలని, ఎమ్మెల్సీ కుంభా రవిబాబు ఆదివారం ఒక పత్రిక ప్రకటనలో పిలుపునిచ్చారు. అరకులోలోని ఏర్పాటుచేసిన సమావేశంలో ముందుగ ఆదివాసీలకు శుభాకాంక్షలు తెలిపారు.ఆయన మాట్లాడుతూ జెనీవాలో జరిగిన ఐక్య రాజ్య సమితిలో ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించారని తెలిపారు. ఆగస్టు 9న తేదీన అరకులోయలో జరిగే ర్యాలీకి ప్రజాప్రతినిధులు ఉద్యోగులు విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నారావు సోషల్ మీడియా ప్రతినిధి గురునాయుడు మాజీ సర్పంచ్ గొల్లోరి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.




పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## వి.ఆర్.ఏ లు సమస్యలు పరిష్కరించాలిని

# ముఖ్యమంత్రికి వినతి పత్రం

### ఏ.పి వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం






AP VRA వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర సమితి
STATE PRESIDENT
AP VRA Welfere & Sarvice Association
Vijayawada
Vice President
State Secretary

**విశాఖ సిటీ పెన్ పవర్ ఆగస్టు 05 :**

ఏ.పీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం.ముఖ్యమంత్రి ని కలసి వి.ఆర్.ఎ లు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు తక్షణమే న్యాయం చేస్తానని ముఖ్యమంత్రి హామీ. ప్రభుత్వంలోని కీలకమైన రెవెన్యూశాఖ లో పనిచేస్తున్న వీ.ఆర్.ఏ.లను 4వ తరగతి ఉద్యోగులుగా పరిగణించి "పేస్కేల్ " వర్తింప చేయాలని కోరుతూ విజయవాడ మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నందు ఎపి విఆర్ఎ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేశారు వీ.ఆర్.ఏ లు యొక్క చిరకాల వాంఛ తమరి హయాంలోనే ఇది సాధ్యమని కోటి ఆశలతో తమరి స్పంద న కోసం వి.ఆర్.ఎ.లు ఎదురు చూస్తున్నారని తెలిపారు.ప్రస్తుతం ఏర్పడిన నూతన ప్రభుత్వం రెవెన్యూ శాఖ లో విధానపరమైన నిర్ణయం తీసుకోకముందే గత ప్రభుత్వం లో అత్యంత నిరాదరణకు గురైన వీ.ఆర్.ఏ. లను తక్షణం ఆదుకోవాలని కోరారు. మనిషి పుట్టుక నుండి మరణం వరకు. రెవెన్యూ శాఖ సిబ్బంది పాత్ర అత్యంత కీలకం. ఆనాటి బ్రిటిష్ కాలం నుండి నేటి వరకు కూడా పోలీసులతో సమానంగా 24 గం,, విఆర్ఎ లు నిత్యం అప్రమత్తంగా ఉండా ల్సిందే. ప్రత్యేకించి విఆర్ఎ లను గ్రామ పోలీస్ అని పిలుస్తుంటారు. కానీ వీఆర్ఏల పరిస్థితి పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఉంది. ప్రభుత్వాలు వీఆర్ఏ లు చేత పూర్తి కాలం పని చేయించుకుంటూ వేతనం మాత్రం పార్ట్ టైం వేతనం ఇవ్వడం అత్యంత అన్యాయం అని తెలిపారు. వీఆర్ఏలు అత్యధికులు ఎస్సీ. ఎస్టీ. బీసీ. ముస్లిం. మైనార్టీ. వర్గాలకు చెందిన పేదలే అధికంగా ఉన్నాము. ఆనాటి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టి.రామారా వు .రెవెన్యూ వ్యవస్థను పట్టిపీడిస్తున్న రెడ్లు. కారణం లను తొలగించి గ్రామ సేవకులను (వీఆర్ఏ) లను వెట్టిచాకిరి నుండి విముక్తి చేశారు. కానీ పార్ట్ టైం వేతనం ప్రభుత్వం చెల్లించటం ద్వారా వీ.ఆర్.ఏ లు తిరిగి వెట్టి చాకిరి లోకి నెట్టి వేయబడ్డాము.కావున తమరు వీ.ఆర్.ఏ.ల సమస్యలపై తక్షణం స్పందించి. పాలన లో విధానపరమైన నిర్ణయం తీసుకోక ముందే(1) వీ.ఆర్.ఏ.లకు పే స్కేల్ మంజూరు చేయాలనిజ(2) నామినీలుగా ఉన్న వారినిజ జరెగ్యులర్ చేయాలని .(3) అటెండర్ వాచ్ మెన్. డ్రైవర్లు. వి.ఆర్.ఓ.ప్రమోషన్లు వెంటనే కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## హెచ్.పి గ్యాస్ కేంద్రం "ఈ కేవైసీ నిలిపివేత పై" జిల్లా కలెక్టర్ ఆరా!






**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 4**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలోని హెచ్పి గ్యాస్ కేంద్రం వద్ద ఈ కేవైసీ నిలిపివేయడం పట్ల అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆరా తీసినట్లు తెలిసింది.ఈ మేరకు హెచ్పి గ్యాస్ కేంద్రం నిర్వాహకులు సిబ్బంది కలిసి గ్యాస్ ఈ కేవైసీ చేయించుకునే లబ్ధిదారుల వద్ద నుండి అధిక మొత్తం నిధులు వసూలు చేస్తున్నారంటూ వివిధ పత్రికల్లో వచ్చిన వార్తల నేపథ్యంలో హెచ్పి గూడెం కొత్తవీధి గ్యాస్ కేంద్రం నిర్వాహకులు సిబ్బంది గత నాలుగు రోజులు నుండి గ్యాస్ కార్యాలయాన్ని మూసివేయడంతో ఈ కేవైసీ చేయించుకోవడానికి వచ్చిన ఆదివాసి గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. అయితే అసలు హెచ్పి గ్యాస్ కేంద్రం నిర్వాహకులు ఎందుకు తమ కార్యాలయాన్ని మూసివేయాల్సి వచ్చింది దీని వలన గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారన్న అంశంపై అల్లూరి జిల్లా కలెక్టర్ ఆరా తీసినట్లు సమాచారం.గూడెం కొత్తవీధి మండల రెవెన్యూ అధికారులకు దీనిపై వెంటనే సమగ్ర దర్యాప్తు జరిపి నివేదిక అందించాలని సూచించినట్లు తెలుస్తుంది.

**ఈ కేవైసీ తో పాటు గ్యాస్ సరఫరా నిలిపివేత!**

గూడెం కొత్తవీధి హెచ్.పి గ్యాస్ కేంద్రం నిర్వాహకులు ఈ కేవైసీ తో పాటు గ్యాస్ సరఫరా కూడా నిలిపివేయడంతో పలువురు గ్యాస్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది.అర్ధాంతంగా నాలుగు రోజులపాటు గ్యాస్ కార్యాలయానికి సెలవు ఇచ్చి గ్యాస్ కూడా నిలిపివేయడం పట్ల పలువురు హెచ్.పీ గ్యాస్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. అల్లూరి జిల్లా హెచ్పి గ్యాస్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని వెంటనే గ్యాస్ సరపర చేసే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# గంజాయి జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దు...!

### పోలీస్ ర్యాలీలో సిఐ, ఎస్ఐలు గిరిజనులకు పిలుపు




**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 4**

చట్ట రీత్యా నేరం ఆయినట్టు వంటి గంజాయి పంట పందించటంతో పాటు గంజాయి అక్రమ రవాణాకు జోలికి వెళ్లి నీండు జీవితాలను నాశనం చేసుకోవద్దని సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. వెంకటరమణ, మంప ఎస్ ఐ లోకేష్ కుమార్ లు పిలుపు నిచ్చారు. మండల కేంద్రమైన రాజేంద్రపాలెం వారపు సంత లో ఆదివారం సి ఐ, ఎస్ ఐ తో పాటు వారి పోలీస్ సిబ్బంది తో కలిసి కొయ్యూరు -బుధరాళ్ల మరియు పరిసర ప్రాంత ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారి ఆధ్వర్యంలో గంజాయి కు వ్యతిరేకంగా భారీ ర్యాలీ ను నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ వెంకటరమణ, మంప ఎస్సై లోకేష్ కుమార్ మాట్లాడుతూ... గంజాయి పంటలు పండించటం, రవాణా చేయటం, నేరమని తెలియజేసారు. ప్రధానంగా యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని వారికీ అవగాహన పరిచారు. గంజాయి పడించటం, రవాణా చేయటం వంటివి చేయటం నేరం అని తెలియజేసారు. ఇప్పటికైనా గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి భవిష్యత్ ను కాపాడుకోవాలని, వాటి జోలికి వెళ్లి జీవితాన్ని జైలు పాలు చేసుకోవద్దని సి ఐ వెంకటరమణ, మంప ఎస్ ఐ లోకేష్ కుమార్ లు సమావేశం లో తెలియజేసారు. పలు గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

## ఆదివాసి హక్కులు చట్టాలపై

# ప్రజల్లో విస్తృత ప్రచారం..!

### ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రచారం..

### అఖిలభారత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి మోహన్ రావు...

**స్టాప్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి/చింతపల్లి,పెన్ పవర్, ఆగస్ట్04**



అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆగస్టు 9న జరిపే ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసి ప్రజలు తెలుసుకోవాల్సిన చట్టాలు, ఆదివాసి హక్కులపై గ్రామ గ్రామాన తిరిగి విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నామని అఖిలభారత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి మోహన్ రావు, మండల అధ్యక్షుడు గంగరాజు, కోశాధికారి కామేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు చంద్రరావు, ప్రసాదు, అచ్చిరాజు, రమేష్, ముర్ల వెంకటరమణ లు తెలిపారు.ఈ మేరకు చింతపల్లి మండలంలోని అన్ని గ్రామాలలోనూ పర్యటించి ఆదివాసీలు తమ హక్కులు చట్టాలు వంటి ప్రధాన విషయాలను తెలియజేయడం జరుగుతుందని అలాగే అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని కుల,మత, భేదాలకు అతీతంగా హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. గిరిజన ప్రాంతాలలో ఆదివాసి చట్టాలు అవహేళన జరుగుతున్న నేపథ్యంలో వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఆదివాసి పై ఉందని ఆదివాసి చట్టాల అవగాహన వలన గిరిజన ప్రాంతంలో జరుగుతున్నటువంటి అన్యాయాన్ని ప్రభుత్వానికి తెలియపరిచేలా జరుగుతున్న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని,ప్రతి ఆదివాసిపై అందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## హార్బర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన

# సీ.పీ డా.శంఖబ్రత బాగ్చి




**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్టు 04 :**

నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., విశాఖ నగరంలో గల హార్బర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఆదివా రం ,హార్బర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీ.పీ పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చిన ఫిర్యాదు దారులతో మాట్లాడుతూ స్టేషన్ నందు అధికారులు మరియు సిబ్బంది వారి పట్ల ప్రవర్తిస్తున్న తీరును స్వయముగా ఆరాతీశారు, వారి సమ స్యలను తెలుసుకొని, పోలీస్ స్టేషన్ నుండి అవి పరిష్కరిస్తున్న తీరును పరిశీలించారు, అనంత రం స్టేషన్ మొత్తం నిశితంగా పరిశీలిం చిన సి.పి స్టేషన్ ఆనుకొని ఉన్న ఖాళీ ప్రాంతాలను వ్యర్థా లతో నింపకుండా, ఆయా ఖాళీ ప్రాంతాలను శుభ్రము చేయించి, మొక్కలు నాటాలని ఆదే శించారు, స్టేషన్ లోపల మొత్తం పరిశీలిం చిన సి.పి స్టేషన్ నందు సిబ్బంది పనితీరును స్వ యంగా పరిశీలించారు, స్టేషన్ తో పాటుగా మరుగుదొడ్లను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనీ ఆదేశించారు, స్టేషన్ నందు ఎల్ల వేళలా తగు సిబ్బంది అందుబాటులో ఉండా లనీ ఆదేశించారు, పెండింగ్ కేసులు తక్షణం పరిష్కరించాలని తెలిపారు, అన్ని రిజిస్టర్లు ఎల్లవేళలా అప్డేట్ గా ఉండాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడుతూ వారికి సమస్యలు ఏమైనా ఉంటే తెలుపమని అడిగారు , సిబ్బంది తెలిపిన కొన్ని సమస్యలను తక్షణ పరిష్కారం కొరకు చర్యలు తీసుకున్నా రు, అదేవిధముగా సిబ్బందికి కుటుంబ పరము గా, ఉద్యోగం పరముగా, ఇతర ఏ సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 79950 95799 నెంబరుకు తెలియపరచమని తెలిపారు, అనంతరం స్టేషనుకు ఫిర్యా దులకు వచ్చే ఫిర్యాదు దారులతో స్పందిస్తున్న తీరు తెలుసు కొని ,ఫిర్యాదు దారులకు మర్యాద ఇస్తూ వారి సమస్యలను కూర్చోబెట్టి వినాలని, వాటిని పారదర్శకముగా విచారణ చేసి త్వరి తగతిన పరిష్కారించాలని తెలిపారు, క్రైమ్ పోలీస్ స్టేషన్ అవరణలోగల సీజ్ చేయబడిన , వినియోగం లో లేని వాహనాలను పాడవకుం డా తగు చర్యలు తీసుకో వాలని తెలిపారు, స్టేషన్ లో పలు విభాగాలలో పనిచేస్తున్న అధికారులు మరియు సిబ్బందితో వారి విధి విధానాలు నిర్వహిస్తున్న తీరు పరిశీ లించి పలు సూచనలు చేశారు.పోర్టు పరిసర ప్రాంతాలు ఎక్కువగా ఉన్న స్టేషన్ పరిధిలో యెటువంటి దొంగతనాలు, అసాంఘిక చర్యలూ జరగకుండా క్రైమ్ పోలీసులు పోలీసింగ్ చేయాలనీ, సీ.సీ టీవీ కెమెరాలు మరిన్ని వినియోగించు విధము గా చర్యలు తీసుకో వాలని తెలిపారు, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ యొక్క ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలించాలనీ, గంజాయి రవాణా దారులను అరెస్టు చేయాలనీ, స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన అదేశాలు జారీ చేశారు, విధులలో ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్ప డినా కఠిన చర్యలు తీసుకోబడతాయనీ కావునా ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భముగా తెలియజేశారు.



# స్నేహితుల దినోత్సవం నాడు స్నేహితుడికి ఆర్థిక సహాయం

## జనపరెడ్డి అప్పారావు -దాతలు సహాయం చేయాలని అభ్యర్థన





విశాఖపట్నం అమృత ప్రవేట్ హాస్పిటల్ నందు డాక్టర్లకు సంప్రదించగా



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 4**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం పాడేరు గుడివాడ గ్రామానికి చెందిన బొండా శివ సాంబమూర్తి వయసు (55) తండ్రి పెంటయ్య వివరాల్లోకి వెళితే..గత పూర్వం స్వాతంత్ర్యం రాకముందు బోండా శివ సాంబమూర్తి తాత.బోండా సాంబమూర్తి వ్యాపారం నిమిత్తం వి.మాడుగుల మండలం నుండి పాడేరు ఏజెన్సీకి గుర్రాలపై వచ్చి వెళు తూ వ్యాపారం చేస్తూ ఉండేవారు. అదే తరుణంలో పాడేరు మండలం తుంపాడు గ్రామంలో గత పూర్వం నుండి నివాసం ఏర్పరచుకున్నారు.తదుపరి తుంపాడు గ్రామం నుండి పాడేరు గుడివాడ గ్రామునకు వ్యాపార నిమిత్తం నివాసం ఇప్పుడు ఉంటున్నారు. బోండా శివ సాంబమూర్తి కుటుంబ పోషణ మోటార్ ఫీల్డ్ మన సొంత వ్యాన్కు ఒక డ్రైవర్ గా ఉంటూ తన కుటుంబం పోషించుకుండేవారు.కానీ ఈ తరుణంలో సాంబమూర్తికి షుగర్ వ్యాధి వలన మరియు అతనికి చిన్నతనం నుండి కాళ్లకు కళ్లెత్తులు,బొబ్బర్లు ఉండేవి వాటి వలన కాళ్లను ప్రాణానికి ప్రమాదం ఉంది వెంటనే ఒక కాలు తీయవలసి ఉంటుందని 2021 సంవత్సరం ఫిబ్రవరి నెలలో డాక్టర్లు తెలిపారు.ఆ తరుణంలో కుడికాలు అమృత హాస్పిటల్ లో తీయడం జరిగింది.. అది అలా జరిగిన వెను వెంటనే తదుపరి ఎడంకాలు కూడా ఇన్ఫెక్షన్ రావడంతో రెండవ ఎడమ కాలు కూడా 2024 సంవత్సరం లో పాడేరు గవర్న మెంట్ హాస్పిటల్ లో ఎడమ కాలు కూడా తీయవలసి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో నివసిస్తున్న ఇల్లు కూడ పూర్తిగా కారిపోవడం జరుగుతుంది సాంబమూర్తి వివరిస్తూ మా స్నేహితులు ఏ ప్రాంతంలో ఉన్న నన్ను ఎంతో కొంత ఆర్థిక సహాయం అందించండి అని వేడుకుంటూ మరియు నేను నివసిస్తున్న ఇంటి పైకప్పు పెంకులు పూర్తిగా పగలడంతో వర్షం వచ్చిందంటే చాలు మేముండలేని పరిస్థితి జరుగుతుంది పూర్తిగా ఇల్లంతా కారిపోతుంది దయచేసి మేమున్న ఇంటికి ఎవరైనా రేకులు సహకారం చేయండని వేడుకుంటున్నారు. అంటూ తన ఫోన్ నెంబర్ కు 9491333099 ఫోన్ చేసి సహకారం అందించండి అని సాంబమూర్తి కష్టాన్ని చూసి ప్రభుత్వం కూడా స్పందించి న్యాయం చేయాలని సాంబమూర్తి తను భార్య నాగమణి ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## ప్రమాదకర స్థితిలో ఉన్న యాచకుడిన కాపాడిన డా.శంఖబ్రత బాగ్చి





**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్టు 04**

రోడ్డు డివైడర్ పై ప్రమాదకర స్థితి లో ఉన్న యాచకుడిని కాపాడి, కారులో ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేసిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్.నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి. ఎస్, కమిషనరేట్ పరిధిలో పోలీసింగ్ ను తనిఖీ చేస్తూ రైల్వేస్టేషన్ సమీపంలో ఒక యాచకుడు ప్రమాదకర స్థితిలో రోడ్డు డివైడర్ పై పడి ఉండ డం గుర్తించి, వెంటనే తన వాహనం ఆపి సదరు యాచకుడు ప్రమాదకర పరిస్థితి గుర్తించి తక్ష ణం తమ ఎస్కార్ట్ వాహనంలో కే.జి.హెచ్ ఆసు పత్రికి తీసుకువెళ్ళి, వైద్యులతో మాట్లాడి అవసరమైన చికిత్స అందజేయడం జరిగినది.

## గోపాలపట్నం జిల్లా పరిషత్ పాఠశాలలో.. ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు







**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్ట్ 4**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983-84 సంవత్సరంలో టెన్త్ పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు, స్నేహితుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు చదువుకున్న పాఠశాలలోనే కలుసుకొని, ఒకరికి ఒకరు ఆప్యాయంగా పలకరించుకుని, ఆనందాలు పంచుకున్నారు. ఈ బ్యాచ్ తరచూ కలుస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాల అభివృద్ధిలో కూడా వీరు పాలుపంచుకుంటున్నారు. ఈ బ్యాచ్ కి చెందిన వారే స్థానిక ఎమ్మెల్యే గణబాబు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా రోజులకు బ్యాచ్ అందరితో గడపడం చాలా సంతోషంగా ఉందని, మన బ్యాచ్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందమని, భవిష్యత్తులో ఇలాగే అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగాలని అన్నారు. ఈ బ్యాచ్ కు చెందిన నందవరపు సోములు మాట్లాడుతూ మిత్రుల సహాయ సహకారాలతో అనాథ, దివ్యాంగుల ఆశ్రమాలకు పలుమార్లు రేషన్ అందించడం, పేదలు, వృద్ధులు, దివ్యాంగులకు వస్త్రాలు పంపిణీ, వీటితో పాటు సామాజిక హిత కార్యక్రమాలైనా మొక్కలు పంపిణీ, నాటే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. బండారు త్రినాథ్ మాట్లాడుతూ కరోనా సమయంలో మన మిత్రులు సహాయ సహకారాలతో సుమారు 40 రోజులపాటు మధ్యాహ్నం పూట ప్రతిరోజు 300 మందికి ఆహార పొట్లాలు పంపిణీ చేయడం మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. మజ్జూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ మన మిత్రులలో కొంతమందికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తినప్పుడు తలా కొంత మొత్తం వేసుకొని, ఆ మిత్రునికి సహాయం చేస్తున్నామన్నారు. కె.వి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ గణబాబు సారథ్యంలో పాఠశాల అభివృద్ధికి, మన మిత్రులకు సహాయ సహకారాలు అందించడానికి నేనెప్పుడూ ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బాబ్జి, పీలా శ్రీనివాసరావు, ప్రకాష్, నరేంద్ర, శ్రీకాంత్ ,వీర్రాజు, దాడి దుర్గాప్రసాద్, లాజరస్, అప్పలరాజు, లోకనాథ్, కంపర శంకరరావు, కొండేటి శ్రీనివాసరావు, వెంకీ, వెంకట రమణ, మధు, కంపర అప్పారావు, నాగలక్ష్మి, ప్రేమ, కృష్ణవేణి, రాధా కాశీ రావు, కేపీ రాజు, ఎం.జై కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న

# దక్షిణ నియోజక వర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్









**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్ట్ 04**

మాజీ ఎమ్మెల్యే పెద్దలు రెహమాన్ని వారి నివాసంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా వేసి శుభా కాంక్షలు తెలియజేశారు,శ్రీ బాలభాను అర్చక మరియు పురోహిత సంఘం ఆహ్వానం మేరకు శివాజీపాలెం సవేరా ఫంక్షన్ హాల్ 17 వ వార్షిక కార్యక్రమం లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ గారి పూర్ణకుంభం ,మేళతాళాలు తో ఆహ్వానం పలికి, వేద ఆశీర్వచనం చేసి ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ నిరంతరం దేవుని సేవలో వుంటూ, సమాజం బాగుండాలని, ప్రజలు బాగుండాలని కోరుకొనే వారిలో ఈ సంఘం ముందు వుంటుందని అన్నారు. తమ వంతు సహకారం వుంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు, నాయకులు అనంతరము..సుమేధ ఇంటర్నేషన ల్ ఇన్స్టి ట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ వై ఆధ్వ ర్యంలో జరిగిన ఫ్రెషర్స్ డే వేడుకలో ఎమ్మెల్యే వంశీ గారు పాల్గొన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో విద్యాభ్యాసం చేసినప్పుడు విజయం తప్పక వరిస్తుందని వంశీ గారు అన్నారు. భవిష్యత్ కు పునాది ఇప్పటి నుంచి ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఛైర్మెన్ సుందరం, పలువురు ప్రముఖులు, విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆహ ఏమి రుచి రిసార్ట్స్‌లో స్నేహితులు దినోత్సవ వేడుకలు



**ఎన్ఏడి, పెన్ పవర్, ఆగస్టు 4**

విశాఖపట్నం, కంచరపాలెం ఎం.సి.హెచ్. స్కూల్, 85 -86 బ్యాచ్ స్నేహితులు దినోత్సవ వేడుకలు ఎం. వి. పి. ఆహ ఏమి రుచి రిసార్ట్స్ లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేశవరావు, శ్యామల, దేవరాజు, సూర్య ప్రకాష్, త్రినాథ్ ఎస్. కె. రత్నం మాట్లాడుతూ అందరూ వివిధ రంగాల్లో, వివిధ సంస్థలలో ఉద్యోగాలు చేస్తూ స్నేహితుల కోసం అంటూ సమయం కేటాయిస్తూ మేమంతా ప్రతీ నెల ప్రతీ ఒక్కరి పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్నామని, ఎవరికి ఏ విధమైన ప్రాబ్లెమ్ వచ్చిన ఒకరికొకరమై కలిసి సహాయం చేసుకుంటున్నామని, అందరం అందరితో ప్రేమ, అభిమానం, ఆప్యాయత, అనురాగ భావాలతో కలిసిమెలసి ఉంటున్నామని అన్నారు. చిన్ననాటి స్నేహితులు అందరం కలిసి స్నేహితులు దినోత్సవం జరుపుకోవడం చాలా ఆనందదాయకమని, స్నేహితులు అందరం కలుస్తూ ఉండడం వలన మానసిక, శారీరక ఆరోగ్యం కలిగి ఉన్నామని, కుటుంబాల్లో కలిగిన బాధలు మరిచి ఆనందంగా స్నేహితులతో ఉంటున్నామని, ఈనాటి పిల్లలకు మేము ఆదర్శం కావాలని, ప్రతీ ఒక్కరూ స్నేహాభావాన్ని కలిగి ఉండాలని స్నేహమే అందరి జీవితాలకు ఆనందమని, ఈ ఆనందం వర్ణించడానికి మాటలు రావట్లేదని వారి యొక్క సంతోషాన్ని తెలియపరిచారు. ఈ యొక్క కార్యక్రమం ఇంత ఘనంగా జరిపించిన ఎల్. శ్రీను, ప్రసాదు (శోభన్ బాబు) దేవరాజు, డి.శ్రీను, సత్యంకు అందరూ ధన్యవాదములు తెలుపుకున్నారు. స్నేహమే జీవితం, స్నేహమే శాశ్వతం అనే స్లోగన్ తో అత్యుత్సాహంతో స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుకున్నారు.

# అత్యంత ఘనంగా శ్రీ బాలభాను అర్చక పురోహిత సంఘం 17వ వార్షికోత్సవం

### ముఖ్య అతిథిగా విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు సి.హెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖ సిటి, పెన్ పవర్ ,ఆగస్టు 04 :**

విశాఖపట్నం శివాజీపాలెం సవేరా ఫంక్షన్ హాల్ లో శ్రీ బాలభాను అర్చక మరియు పురోహిత సంఘం 17వ వార్షికోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది తుదిగా దైవకార్యక్రమము (రుద్రాభిషేకం) తో ఆరంభిం చారు. తదనంతరం కార్యవర్గ సభ్యులచే వేదిక పై గౌరవ అతిధులు మరియు విశిష్ట అతిధి లును పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు ఈ కార్య క్రమానికి విశిష్ట అతిథిలుగా సహస్రాధిక దేవాలయ ప్రతిష్టా పకులు, సకలాగ మ బిరు దాంకితులు శ్రీ వైష్ణవ రామానుజ కూటం (సింహాచలం) వ్యవస్థాపక ధర్మకర్త,హనుమద్ ఉపాసకులు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ జాతీయ పురస్కార అవార్డు గ్రహీత దైవజ్ఞ బ్రహ్మశ్రీ శ్రీమాన్ రేజేటి శ్రీ రామా చార్యులు మరియు బ్రహ్మశ్రీ శ్రీమాన్ ఎమ్. మాధవ శర్మ (సప్తఋషి చారటబుల్ ట్రస్ట్) అలాగే ముఖ్య అతిథులుగా ఉపకార ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు,విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు సి.హెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్ మరియు(ఎక్స్ కార్పొరేటర్)ఒమ్మి సన్యాసిరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా పూర్ణకుంభం,మేళ తాళాలుతో ఆహ్వానం పలికి వేద ఆశీర్వచనం చేసి ఘనంగా సన్మానించారు ముందుగా దీప ప్రజ్వలన చేసి ప్రారంబించారు ఈ వార్షికోత్సవం లో భాగంగా ఒరిజ్ఞ్ బాడీ మైండ్ సోల్ల్ హాస్పిట ల్స్ వారిచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయ డమైనది ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మందికి ఉచితంగా టెస్టులు నిర్వహించి మం దులు ఇవ్వడం జరిగింది సప్త ఋషి చార్టిబల్ ట్రస్ట్ అధినేత మాధవ శర్మ మాట్లాడు తూ వేదం అందరూ అభ్యశించాలని మరియు తన ట్రస్ట్ ద్వారా ప్రైవేట్ దేవాలయాల్లో ప్రసాదం పంపిణి కొరకు తమ ట్రస్ట్ సహకరిస్తుందని తెలిపారు వంశీ శ్రీనివాస్ మాట్లాడుతూ నిరంతరం దేవుని సేవలో వుంటూ సమాజం బాగుండాలని ప్రజలు బాగుండాలని కోరుకొనే వారిలో ఈ సంఘం ముందు వుంటుందనన్నారు తమ వంతు సహకారం వుంటుందని హామీ ఇచ్చారు గౌరవ అతిధులకు విశిష్ట అతిథిలుకు శాలువ కప్పి సన్మాన సత్కారములు చేయడం కార్యవర్గ సభ్యులుచే జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవస్థాపాక అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు, గౌరవ సలహాదారులు, సంఘం అధ్యక్షులు జోస్యుల కామేశ్వర శర్మ కార్యదర్శి మావుడూరి కిషోర్ శర్మ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కాపు ముఖ్య నేతల సమావేశం

**ఉమ్మడి విశాఖ జిల్లా ముఖ్య**
**కాపు నాయకులకు ఆత్మీయ కలయిక**
**రాజకీయ ప్రాధాన్యం కోసం ,కాపులను ఏక తాటిపైకి తెస్తాం.**
**కాపు ముఖ్య నేత లందరూ పాల్గొనాలని కాపు సేన రాష్ట్ర అధ్యక్షులు బి.ఎన్.మూర్తి పిలుపు**

**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 05**

పెద్ద ఎత్తున ఉమ్మడి విశాఖ జిల్లా; కాపు నాయకులకు ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహణకు ఆగస్టు 07 వ తేదీన ఏర్పాట్లు చేస్తున్నట్లు; కాపు సేన రాష్ట్ర అధ్యక్షులు బి.ఎన్ మూర్తి ఒక ప్రకటనలో; వెల్లడించారు. రాజకీయ ప్రాధాన్యం కోసం కాపులను ఏక తాటిపైకి తీసుకురావడానికి; పార్టీలకు చెందిన కాపు జాతికి చెందిన ముఖ్య నాయకులతో విశాఖలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. జనాభా పరంగా కాపులు అధిక సంఖ్యలో ఉన్నా, దామాషా పద్ధతిలో న్యాయం జరగడం లేదన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో గల కాపు నాయకులు, కాపు ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు అందరూ కలిసి ఒకే వేదికపై ఆత్మీయ కలయిక నిర్వహిస్తున్నామని, అలాగే ఈ కార్యక్రమంలో ఆత్మీయ సత్కార కార్యక్రమం కూడా నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్రలో గల కాపు ముఖ్య నాయకులు, కాపు ప్రజాప్రతినిధులు, అన్ని కాపు సంఘ నాయకులు పార్టీలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని బి.ఎన్ మూర్తి కోరారు. కాపుల ఐక్యతను చాటుకునేందుకు ఇదొక మంచి వేదికని తెలిపారు. కాపుల సామాజిక వర్గ ప్రజలు అభివృద్ధి అనే అంశంపై కాపు ప్రజా ప్రతినిధులు, మాజీలు, వివిధ హోదాల్లో ఉన్న కాపు నాయకుల అభిప్రాయాలు తీసుకుని భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తా మని కాపుసేన రాష్ట్ర అధ్యక్షులు బి.ఎన్ మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు.

## ఏజెన్సీ లో ప్రత్యేక డిఎస్సీ ప్రకటన చేయాలి

### గిరిజన సంఘం నాయకులు ఎస్ సూరిబాబు



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 4**

ఆదివాసీల హక్కుల సాధన లో భాగంగా ఏజెన్సీ లో ప్రత్యేక డిఎస్సీ ప్రకటించాలని ఆదివాసీ హక్కుల సాధన కమిటీ మరియు గిరిజన సంఘ నాయకుడు సూరిబాబు అన్నారు. ఈ మేరకు కొయ్యూరు లో ఆదివారం ఏర్పాటు చేసిన ఆదివాసీ గిరిజన సంఘ నిరుద్యోగులతో .ఆయన సమావేశం నిర్వహించారు.దశాబ్దాలు గా ఏజెన్సీ లో గిరిజన నిరుద్యోగ యువత కు కల్పించాల్సిన ఉద్యోగ కల్పనపై ప్రభుత్వానికి, పాలకులకు మోరపెడుతున్న ఏ ఒక్కరూస్పందించలేదన్నారు.అనేక రాయితీలు, ఉద్యోగ కల్పనపై ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న తగిన గుర్తింపు ఇవ్వటంలేదని దింతో గిరిజన ప్రాంతంలో ప్రధాన సమస్య గా ఉన్న ప్రత్యేక డిఎస్సీ నిర్వహించి నిరుద్యోగ యువత కు ఉద్యోగ కల్పన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ధీర్ఘకాలికంగా ఆదివాసీలకు ఈ ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలు, నిర్లక్ష్యం పై పరిష్కారం కోరుతూ ఈ నెల 9 న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం మరియు హక్కుల సాధన లో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ధర్నా ర్యాలీ ల్లో అన్ని గిరిజన సంఘాలు, నాయకుడు పాల్గోని విజయవంతం చేయాలని సూరిబాబు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో ఆదివాసీ సంఘ నాయకుడు పాల్గొన్నారు.

## ఉమ్మడి విశాఖ జిల్లా మీసేవ ఆపరేటర్ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

### అధ్యక్షులుగా కోరుపోలు చంద్రశేఖర్, కార్యదర్శిగా నాగు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సిరిపురపు శ్రీహరి గా ఎన్నిక



**విశాఖ రూరల్, పెన్ పవర్ ఆగస్టు 04:**

అనకాపల్లి నాలుగు రోడ్లు జంక్షన్ సిపిఐ కార్యాలయంలో ఉమ్మడి విశాఖ జిల్లా మీసేవ ఆపరేటర్ల సంక్షేమ సంఘం పాత కార్యవర్గం అధ్యక్షులు అప్పలనాయుడు, కార్యదర్శి నాగు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎంపిక కార్యక్రమం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి విశాఖ జిల్లా ఏపీ ఆన్లైన్, సి ఎమ్ ఎస్, రామిన్ఫో సంస్థల నుండి ఆపరేటర్లు పాల్గొన్నారు. ముందుగా నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా కోరుపోలు చంద్రశేఖర్( సిఎమ్ఎస్ )ని కార్యదర్శి నాగు ప్రతిపాదించగా సభ్యులు అందరు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులుగా అప్పలనాయుడు (సిఎమ్ఎస్ )ఉపాధ్యక్షులుగా నాగరాజు (ఏపీ ఆన్లైన్ )తులసి రామ్ (రామిన్ఫో ), సెక్రటరీ గా నాగు (ఏపీ ఆన్లైన్ ), జాయింట్ సెక్రటరీగా డి వి ఎన్ శ్రీనివాస్ (ఏపీ ఆన్లైన్ ),సి హెచ్ వి రామారావు (సి ఎమ్ ఎస్ ), మోహన్ (రామ్ఇన్ఫో ), ఆర్గనైజింగ్ సెక్రటరీగా సిరిపురపు శ్రీహరి (ఏపీ ఆన్లైన్ ) ట్రేజరర్ భీమేష్ (ఏపీ ఆన్లైన్ )ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ విజయ్ చౌదరి (రామ్ ఇన్ఫో ) టీ వి ఆర్ కే రాజు (ఏపీ ఆన్లైన్ )జోగారావు (సి ఎమ్ ఎస్ )గా ఎంపిక చేసారు. అనంతరం మీసేవ ఆపరేటర్ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేస్తూ మీసేవ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికై కృషి చేసి మీసేవ వ్యవస్థకు పూర్వ వైభవం వచ్చే విధంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు తమ వంతు సహాయ సహకారాలు అందించి మీసేవ వ్యవస్థ అభివృద్ధి కి తోడ్పాటు అందించాలని సూచించారు. నూతన కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ త్వరలో కార్యవర్గ నిర్వహణ పనులు అందరి అభిప్రాయాలు సేకరించి సలహాలు సూచనలు తో ప్రణాళిక కార్యవర్గం విధి విధానాలు ప్రతి ఒక్కరికి మండల కమిటీ సభ్యులు ద్వారా తెలియ చేసి మీసేవ ఆపరేటర్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని తెలియ చేసారు.

## కేరళ ముఖ్యమంత్రి సహాయనిదికి దమ్ము శ్రీనివాసరావు విరాళం

**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 4**



కేరళ రాష్ట్రంలో వయనాడ్లో కొండచరియాలు విరిగిపడి ఎందరో మృత్యువాత పడటం తో కేరళ ముఖ్యమంత్రి విరాళాలు సేకరణకు పిలుపు నేపథ్యంలో జీవీఎంసీలో పారిశుధ్య కార్మికుడు దమ్ము శ్రీనివాసరావు విధుల్లో ఎన లేని సేవలందిస్తూ అందరి మన్ననలు పొందుతూ కేరళ బాధితులు కోసం తన జీవితంలో రూ.18 వేలు నుండి తనవంతు సహాయంగా రూ.3 వేలు కేరళ ముఖ్యమంత్రి సహాయానిదికి విరాళమిచ్చి తన పెద్ద మనసు చాటుకున్నారు. ఎన్నో గుప్తాదానాలు విధుల్లో చనిపోయిన కార్మికులకు, కుటుంబసభ్యులకు అనాధలైన, మూగజీవాలైన దహనశంస్కారాల ఖర్చులు తన సొంతనిధులతో నిర్వహించడం జరుగుతుంది. మీరు ఎందుకు ఇలా సహాయం చేస్తున్నారని ప్రశ్నిస్తే నాకు విధుల్లో 5 సంవత్సరాల క్రితం విధుల్లో చూపుకోల్పోయి అందుడునయ్యి సహాయం కోసం ఎందరిచుట్టూ తిరిగిన ఎవ్వరు ముందుకురాలేదని, తోటివారి కష్టాల్లో ఉన్నప్పుడు నాకు లేకపోయినా బాధితులకు సహాయం చెయ్యడంలో ఉన్న ఆనందం సంతోషం కొన్ని కోట్లు ఉన్నా రావని, అదే నాకు సంతృప్తి ఇస్తుందన్నారు. చివరి శ్వాసవరకు ప్రజలకు విధుల్లో సేవచేస్తూనే ఉంటానని దమ్ము శ్రీనివాసరావు తెలిపారు.

# భారతదేశం అంటే గుర్తుకువచ్చేది చీరకట్టు, సాంప్రదాయం

### చేనేత కార్మికులను ఆదుకుంటాం-హోం మంత్రి వంగలపూడి అనిత











**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 4 :**

భారతదేశం అంటే గుర్తుకు వచ్చేది చీరకట్టు, సాంప్రదాయమని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు.ది స్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ ఆధ్వర్యంలో బీచ్ రోడ్డులో హ్యాండ్లూమ్ సారీ వాక్ ను హోం మంత్రి ప్రారంభించి,వాక్ లో పాల్గొన్నారు.వేలాదిమంది మహిళలు సారీవాక్ లో పాల్గొని సందడి చేశారు. చీరకట్టడం అనాదిగా వస్తున్న సాంప్రదాయమని,చీరలో అమ్మతనం,కమ్మతనం ఉంటుందని హోంమంత్రి అనిత అన్నారు. చీర అంటే గుర్తుకు వచ్చేది అమ్మ అని,భావితరాలు ఈ సాంప్రదాయాన్ని కొనసాగించాలన్నారు.చేనేత కార్మికులు ఇప్ప టికి చాలా ఇబ్బందులు పడుతున్నారని, చేనేత కార్మికులను ఆదుకుంటామన్నారు. నిర్వాహ కులకు మంత్రి అనిత ప్రత్యేక అభినందనలు తెలిపి,మహిళలకు జ్ఞాపికలు అందజేసారు. ది స్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ సభ్యులు దొరబాబు, డాక్టర్ పద్మ శ్రీ,వినయ్,శేఖర్,లలిత శ్రీనువాస్ హోం మంత్రి వంగలపూడి అనిత ని ఘనంగా సత్కరించారు.

## గిరిజనులకు మాంసం కంటే ఇష్టమైన కూర వెదురు కొమ్ములు










**చింతపల్లి ఆగస్ట్ 04 పెన్ పవర్**

మన్యంలో వర్షాకాలం ప్రారంభమైందంటే ఆదివాసీలు సాంప్రదాయ ఆహారంగా వెదురు కొమ్ములను తింటారు.ఈ కాలంలోనే అడవిలోని వెదురు మొక్కల వద్ద అధికంగా పిలకలు(లేత వెదురు) వస్తాయి.ఈ వెదురు పిలకలను సేకరించి ఆదివాసీలు కూర చేసుకుని తినడం ఆనవాయితీ.కూరగాయలు ఎన్నో రకాలు ఉంటాయి.కానీ మన్యంలో లభించే వెదురు నుంచి తీసిన చిగురు కూర రుచి వేరు అంటున్నారు గిరిజనులు.దీనిని వెదురు కొమ్ములు,వెదురు కంజి అని కూడా పిలుస్తారు.వెదురు కంజి కూర వాహ్వా...అంటూ లొట్టలేసుకు తింటారు.; ఒక్కసారి ఈ కూర తిన్న వారు మరోసారి తినాల్సిందే.వెదురు కొమ్ముల కూర తాజాగా స్టార్ హోటళ్లలో లభిస్తుంది. చైనా,వియత్నాం వంటి దేశాల్లోనూ ఎదురు కొమ్ములను కూరగా,స్నాక్స్ గా తీసుకుంటున్నారు.వెదురు కొమ్ములను ఆంగ్లంలో బేంబో సూట్స్ అని పిలుస్తారు. ప్రస్తుతం మండలంలోని లంబసింగి ఘాట్ రోడ్ లో ఆదివాసీలు వెదురు కొమ్ములను విక్రయిస్తున్నారు.అటవీ కొండ ప్రాంతాల్లో ఉన్న వెదురు బొంగు నుంచి లేత వెదురును తీసి చిగురును సేకరిస్తారు. దానిని శుభ్రపరిచి ముక్కలుగా చేస్తారు.; 5 కొమ్ముల వాటా రూ.50 ల ధరకు విక్రయిస్తున్నారు.వెదురు కంజిని రెండు రకాలుగా కూర తయారీకి వినియోగిస్తారు.పచ్చి వెదురు కంజిని ఓ రకంగా,ఎండబెట్టి మరో విధంగా కూర తయారీకి వినియోగిస్తారు.పచ్చిగా ఉన్నప్పుడు అప్పటికప్పుడు కూర తయారు చేసుకోవాలి.ఎండబెడితే ఏడాది కాలంలో ఎప్పుడైనా కూర వండుకోవచ్చు.వేపుడు,పచ్చడి,పులుసు వంటి రకాలుగా కూరలను తయారు చేసుకొని చాలా ఇష్టంగా తింటారు.ఈ కొమ్ములు కొనుగోలు చేసేందుకు భోజన ప్రియులు పోటీపడుతున్నారు. ముఖ్యంగా కూర తయారు చేసే ముందు; రెండు మూడు సార్లు వెదురు కంజిని బాగా కడగాలి.అప్పుడే వెదురు కంజిలో ఉండే చేదు పోతుంది.వెదురు కంజిని బాగా ఉడకబెట్టి దాని కషాయాన్ని తాగితే శరీరానికి మంచి చలువ చేస్తుందని గిరిజనులు చెబుతున్నారు. మధుమేహం,కపం,మూల వ్యాధి నివారణకు ఆయుర్వేద పరంగా ఎంతో ఉపశమనం ఇస్తుంది.కడుపులో నులి పురుగులను తొలగిస్తుంది.గాయం మానేందుకు వెదురు కంజిని పేస్టుగా చేసి గాయాలపై రాస్తారు.మారుమూల గిరిజనులు పాము,తేలు కాటుకు ఔషధంగా సైతం దీనిని వినియోగిస్తున్నారు. వెదురు కొమ్ములు అత్యధిక పోషక విలువలు కలిగిన ఆహారం.ఉడికించిన వెదురు కొమ్ములలో 15.5 గ్రాముల నుంచి 64 గ్రాముల క్యాలరీలు,శక్తి 2.5 గ్రాములు,ప్రొటీన్ 4.5 గ్రాములు,ఫ్యాట్ 2 గ్రాములు,ఫైబర్ విటమిన్ బి6.14 శాతం, ఈ 9 శాతం,కె 3 శాతం,రిబో ఫ్లేమిన్ 3 శాతం,థైమిన్ 3 శాతం,పాస్పరస్ 3 శాతం,పొటాషియం 3 శాతం,ఐరన్ 3 శాతం లభిస్తుంది.పౌష్టికాహార లోపం, రక్తహీనత కలిగిన వారితో పాటు గర్భిణులు,బాలింతలకు ఇది మంచి ఆహారం.

## ఘోర రోడ్డు ప్రమాదం ఒకరి మృతి










**స్టాప్ రిపోర్టర్/పాడేరు,గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 4**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం వంట్లమామిడి గ్రామంలో ఆదివారం నాడు పాలవ్యాను, ద్విచక్ర వాహనం మధ్య భారీ రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే....పాంగి రాంబాబు( మరణించిన వ్యక్తి) కొత్త పాడేరు నుండి తన కిరాయి కోసం రెండు క్యాన్ల జీరుకలు అమ్మకానికి మైదాన ప్రాంతానికి ద్విచక్ర వాహనంలో(ఏపీ 31 సీవీ 1755) తీసుకు వెళుండగా, వంట్లమామిడి గ్రామం మార్గం మధ్యలో పాలు వ్యాను కూడా ఆ ద్విచక్ర వాహనం వెనకే వెళ్తుంది.అయితే పాలు వ్యాన్ (ఏపీ 16టిఎఫ్ 5227) ఆ ద్విచక్ర వాహనాన్ని ఓవర్ టెక్ చేస్తున్న సమయంలో కార్నర్ రావడంతో మైదాన ప్రాంతం నుండి పాడేరు వెళున్న ఒక వాహనం చూసి పాలు వ్యాన్ డ్రైవర్ ప్రమాదవసత్తు ఆ ద్విచక్ర వాహనాన్ని గట్టిగా వెనక నుండి ఇక ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనం లో ఉన్న పాంగి రాంబాబు అక్కడికక్కడే మరణించాడు.సంఘటన చూసి వంట్లమామిడి గ్రామస్తులందరూ అక్కడికి వెళ్ళగా అప్పటికే పాంగి రాంబాబు మరణించారు. వెంటనే పాడేరు స్టేషన్ ఎస్ఐ లక్ష్మణ్ ను సంఘటన వివరాలు తెలపగా ఆయన సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి గ్రామస్తుల నుండి వివరాలు తెలుసుకున్నారు. వెంటనే చనిపోయిన ఆ వ్యక్తిని అంబులెన్స్ లో ఎక్కించి పాడేరు డిస్ట్రిక్ట్ ఆసుపత్రికి తరలించారు. ఢీ కొట్టిన పాలు వ్యాన్ ని కూడా రికవర్ చేసుకొని పాడేరు పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## గోపాలపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్లో..
## గౌరీ సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు







**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్ట్ 3**

జీవీఎంసీ 92వ వార్డ్, గోపాలపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్లో శ్రీ గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంతో మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ మరియు వాసం ఐ కేర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ప్రారంభం కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు విచ్చేసి, వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన శ్రీ గౌరీ సేవా సంఘం సభ్యులను, ఈ కమిటీకి సకరించి, ముందుకి వచ్చి వైద్యం అందించిన వివిధ హాస్పిటల్ యాజమాన్యానికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమాన్ని అర్గనైజేషన్ చేసిన సదరం శ్రీనాథ్, పొలిమేర జగదేశ్వరి, పెంటకోట మోహన్, పొలిమేర ప్రసాద్, టీడీపీ నాయకులు బాలసుబ్రహ్మణ్యం, నరవ అనూష, శ్రీకుమార్, మరియు మళ్ల రమేష్, బొడ్డేటి ఉమ, మజ్జురి శ్రీను, ఎల్లపు రమణ, అయ్యప్ప వాసు, మళ్ల నర్సింగరావు, టివిఆర్ నాయుడు, వెంకట అప్పారావు, కె.రాజు, శ్యామల, మళ్ల లక్ష్మి, ధన, హేమ, రామ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వుడా పార్కులో ఆత్మీయ సమావేశం

గాదిరాజు ప్యాలెస్‌లో జరిగిన మెగా ట్రేడ్ ఫేర్

దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్







**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 04**

జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ వుడా పార్కులో జరిగిన ఆత్మీయ సమావేశం, గాదిరాజు ప్యాలెస్ లో జరిగిన మెగా ట్రేడ్ ఫేర్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు శ్రీ కృష్ణ యువజన యువజన సంఘం పీతల వానిపాలెం గ్రామ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే వంశీ శ్రీనివాస్ పాల్గొ న్నారు.ఈ సందర్భంగా శ్రీకృష్ణ యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో పెద్దలకు పలు క్రీడలు నిర్వహించారు. సందర్భంగా క్రీడాకారు లకు వంశీకృష్ణ చేతుల మీద బహుమతులు అందజేశారు అనంతరం పలువు గ్రామ ప్రజలకు పెద్దలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. చివరగా శ్రీకృష్ణ యువజన సంఘం పెద్దలు వంశీకృష్ణ ని ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు. గాదిరాజు ప్యాలెస్ లో ది స్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మెగా ట్రేడ్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు, భీమిలి శాసనసభ్యులు శ్రీ గంటా శ్రీనివాస్ గారితో దక్షిణ నియోజవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. మెగా ట్రేడ్ ఫెయిర్ లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ చేనేత కార్మికులు ప్రోత్సహించడంతోపాటు, వారికి మద్దతు పలికిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో దొరబాబు, సుధా, ఉష, శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

## విశ్వోదయ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో
# అంతర్జాతీయ మైత్రీ దినోత్సవం

అమ్మ పేరుతో ఓ మొక్క కార్యక్రమం





**కావలి పెన్ పవర్ ఆగస్టు 4:**

31వేల మొక్కలు నాటాలన్న కావలి యంయల్ఏ కావ్య కృష్ణారెడ్డి సంకల్పం కు మద్దత్తుగా నిలుస్తాం అని పూర్వ విద్యార్థులు తెలిపారు. త్వరలో 50 సంవత్సరాలకు చేరనున్న తమ మైత్రి ప్రస్థానానికి గుర్తుగా కావలి పట్టణంలో వందలాది మొక్కలు నాటి వాటి సంరక్షణ చేయడం ప్రారంభించామని విశ్వోదయ మైత్రి బృంద సభ్యులు తెలిపారు. ఆదివారం కావలి పట్టణం శివార్లలోని మద్దూరుపాడు గ్రామంలో విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాల 1981 సంవత్సరం బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం వేడుకలు, ' అమ్మ పేరుతో ఓ మొక్క' కార్యక్రమం నిర్వహించి, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బృంద సభ్యుడు, కావలి రెడ్ క్రాస్ చైర్మన్ రవిప్రకాష్ మాట్లాడుతూ, తాము 1976 నుండి తమ స్నేహం కొనసాగిస్తున్నామని అన్నారు. తమ బృందసభ్యుడు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పల్లెబోయిన మురళీకృష్ణ సూచన మేరకు గత కొన్ని వారాలుగా, ప్రతీ ఆదివారం తాము చదివిన విశ్వోదయ ప్రాంగణంలో మొక్కలు నాటి వాటి సంరక్షణ చేపడుతున్నామని అన్నారు. నెల్లూరు మున్సిపాలిటీ కార్పొరేషన్లో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మురళీకృష్ణ పెన్నా నదీతీరంలో తమ విద్యార్థుల చేత వందలాది మొక్కలు నాటించారని, అతని స్ఫూర్తితో, అమ్మ పేరుతో ఓ మొక్క నాటమన్న దేశప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. ఇకపై తమ మిత్రబృందంలోని సభ్యుల పుట్టినరోజు, పెండ్లిరోజు సందర్భాలలో కూడా మొక్కలు నాటుతామని అన్నారు. జవహర్ భారతి కళాశాలలో తమ సహచర మిత్రుడు, విద్యార్థి నాయకుడు, ప్రస్తుత కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి కావలి పట్టణంలో 31 వేల చెట్లు పెంచాలన్న సంకల్పంకు మద్దత్తుగా నిలుస్తామని పేర్కొన్నారు. ఈ బృందసభ్యుడు, కల్పాకం బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ చీఫ్ ఇంజనీర్ రామమూర్తి మాట్లాడుతూ, వేప, కానుగ, రావి, గంగిరెణిలాంటి స్వదేశీ మొక్కలు, ఇతర పండ్ల మొక్కలు లాంటివి ఆక్సీజన్ పంచడంతో పాటు, పక్షులు ఆవాసాలు ఏర్పరుచుకోడానికి అనుకూలంగా ఉండే వాటినే పెంచాలని, విషాన్ని వెదజల్లే విదేశీ మొక్కలు నిషేదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దూబగుంట రవికుమార్, పెరమన సాయిబాబా, రోసిరెడ్డి, సత్యప్రసాద్, మణికుమార్, ద్రోణదుల వెంకటరావు, సత్యనారాయణ, బాబురావు, నల్లూరు రవికుమార్, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## అజినోమోటో వాడుతున్నారా తస్మాత్ జాగ్రత్త

ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్, దాబాల్లో వంటలలో అధికంగా వినియోగిస్తున్న అజినోమోటో







**పెన్ పవర్ పాముూరు ఆగస్టు 4**

వంటలు రుచి కోసం అధికంగా వినియోగిస్తున్న అజినోమోటో (టేస్టింగ్ సాల్ట్ ) పట్టణంలోని ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ , డాబా, మరియు రెస్టారెంట్ నందు అధికంగా మోతాదు మించి టేస్టింగ్ సాల్ట్ వినియోగిస్తున్నారు . అజినోమోటో (టేస్టింగ్ సాల్ట్ ) వల్ల వచ్చే అనారోగ్య సమస్యలు మాత్రం ఎక్కువే ఉన్నాయి.అజినోమోటో వంటల్లో అతిగా వాడడం వల్ల గుండె పనితీరుపై తీవ్ర ప్రభావం చూపుతుంది.గుండె కొట్టుకునే వేగాన్ని అజినోమోటో క్రమంగా తగ్గించేస్తోంది.ఫలితంగా.గుండె పోటు లేదా ఇతర గుండె సంబంధిత జబ్బులు వచ్చే రిస్క్ పెడుతుంది.శరీర రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే వారు అజినోమోటో తీసుకుంటే.వికారం, వాంతులు, తల తిరగడం, అలసట వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది.అధిక బరువు, మధుమేహం, ఆస్తమా వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది.ఇక అజినోమోటోను అతిగా తీసుకుంటే.తలనొప్పి, క్రమంగా మైగ్రేన్ సమస్యకు దారితీస్తుంది.అంతేకాదు, నాడీ వ్యవస్థపై అజినోమోటో తీవ్ర ప్రభావం చూపుతుంది.వంటల్లో తరచూ అజినోమోటో వాడితే.నరాలు మొద్దుబారిపోవడం, మెడ నొప్పి, ముఖం మంటగా అనిపించడం వంటి సమస్యలు తలెత్తుతాయి.ప్రాణాంతకమైన క్యాన్సర్ వచ్చే రిస్క్ పెంచడంలోనూ అజినోమోటో ఉపయోగపడుతుంది.ఇక కంటి ఆరోగ్యాన్ని కూడా దెబ్బ తీసే సామర్థ్యం అజినోమోటోకు ఉంది.అందువల్ల, ఈ అజినోమోటోను ఎప్పుడైనా తీసుకుంటే పర్వాలేదు.కానీ, రెగ్యులర్‌గా తీసుకుంటే మాత్రం చిక్కుల్లో పడాల్సి వస్తుంది.

## అమృతలూరులో మెగా వైద్య శిబిరం





**అమృతలూరు(భట్టిప్రోలు)పెన్ పవర్ ఆగస్టు 4**

మండల కేంద్రమైన అమృతలూరు గ్రామంలో మెడ్ స్టార్ హాస్పటల్ సౌజన్యంతో కొత్తపల్లి రవీంద్ర బాబు మరియు అమృతలూరు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయబడటం జరిగింది.మెగా వైద్య శిబిరాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొన్న వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్,బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి రవీంద్ర బాబు శరణు గిరి,అమృతలూరు సర్పంచ్ బొల్లు రామేశ్వరం,సుంకర హరికృష్ణ, అమర్తలూరు మండల ప్రజలు,తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కొండయ్య ప్రత్యేక పూజలు


ఎడ్ల పందాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కొండయ్య

**చీరాల, ఆగస్టు 04, పెన్ పవర్**

చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు కార్యక్ర మాలలో పాల్గొన్నారు. పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరి ప్రసాద్ నగర్ పోలేరమ్మ గుడి దగ్గర, ఎద్దుల పందెం ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాండ్రపేట శివాలయంలో, రా మన్నపేట చౌడేశ్వరి అమ్మవారి జయంతి మహోత్సవాలు,పంది ళ్ళపల్లి గ్రామంలో చౌడేశ్వరి దే వి జయంతి మహోత్సవ వేడు కలు, పందిళ్ళమ్మ అమ్మవారి గుడి దగ్గర పొంగళ్ళు కార్యక్ర మాలలో పాల్గొని,ప్రత్యేక పూజ లు నిర్వహించారు. తొలుత ఆలయ కమిటీల ప్రతినిధులు, ఎమ్మెల్యే కొండయ్యకు,ఘనంగా స్వాగతం పలికి, మర్యాదపూ ర్వకంగా ఘన సన్మానం చేశా రు. కిరాణా మర్చంట్స్ అసోసి యేషన్ వారి ఆధ్వర్యంలో, శ్రీనివాస నగర్ వెంకటేశ్వర స్వామి గుడి ఎదురుగా వున్న కిరాణా మర్చంట్స్ కళ్యాణ మండపంలో, ఎమ్మెల్యే కొండ య్యకు సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆయా కార్యక్రమాలలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయ కులు, కార్యకర్తలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.













## చిన్నారులను ఆశీర్వదించిన ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 4**

మున్సిపాలిటీ పరిధిలోని దివివారిపాలెం గ్రామానికి చెందిన నల్లూరి కిరణ్ కుమార్, చైతన్యలక్ష్మి దంపతుల కుమారులు మహావీర్, జై వీర్ పంచెకట్టు వేడుకలు కందుకూరు పట్టణంలోని ఎస్వీఎస్ కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై చిన్నారులకు ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే పాలన లాగా కంప్లైంట్ దగ్గరికి వెల్లి సమస్యను పరిష్కరించిన టూ టౌన్ సి.ఐ.



**కావలి పెన్ పవర్ ఆగస్టు 4**

కావలి పట్టణంలో స్థానిక వెంగళరావు నగర్ లో నివాసం ఉంటున్న రెండు కుటుంబాల మధ్య ఇల్లు కట్టుకొనుట విషయములో గోడ సమస్యపై విశ్వదయ ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న వ్యక్తి స్థానిక ఎల్ఐసి లో పనిచేస్తున్న వ్యక్తిపై తను గృహం నిర్మించుకుంటుండగా దౌర్జన్యానికి పాల్పడ్డారు. దౌర్జన్యానికి గురైన వ్యక్తి స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా స్థానిక సీ.ఐ కె. శ్రీనివాసరావు ఫిర్యాదు అందుకొని నేరుగా సమస్య ఎక్కడైతే గృహాల మధ్య జరుగుతుందో ఆ ప్రదేశానికి వెళ్లి అక్కడ ఇరువురిని పిలిచి సర్ది చెప్పి ఆ సమస్యను పరిష్కరించడం జరిగింది.అనంతరం ఇరువురి సమస్య ను పరిష్కరించిన అనంతరం ప్రజల వద్దకే తలపిస్తుందని అక్కడ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో శానం హరి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరి వ్యక్తులకు తీవ్ర గాయాలు





**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 4**

ఎదురు ఎదురుగా వస్తున్న బస్సులు తప్పించకపోయి రక్షణ గోడకు ఢీకొడున్న ఇద్దరి వ్యక్తులకు తీవ్ర గాయాలు అయినా సంఘటన మండలంలోని బోడే నాయకుడు తండా సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది అందిన వివరాల మేరకు ఎదురుగా వస్తున్న బస్సును తప్పించకపోయి రక్షణ గోడం ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు గాక పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం మోదు కొండ వారి పాలెం గ్రామానికి చెందిన వంశీకృష్ణకు కాలు ఇరిగింది చంద్రశేఖర్ తలకు తీవ్ర గాయాలు గాక సమాచారం తెలుసుకున్న 108 వాహనం సంఘటన స్థలాన్ని చేరుకొని తీవ్రగాలైన వారిని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో తరలించారు మెరుగైన వైద్య కోసం గుంటూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు.

# అద్భుత ఫలితాలు సాధించిన శ్రీ గాయత్రి











**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 4**

ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ప్రకటించిన రెండో సెమిస్టర్ డిగ్రీ పరీక్ష ఫలితాలలో శ్రీ గాయత్రీ విద్యా పరిషత్ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని శ్రీ గాయత్రి విద్యాసంస్థలు కరస్పాండెంట్ సిహెచ్ రామకృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి సి ఎ విభాగమునందు సింబోతు చైత్ర వి 91శాతం కాలేజీ ఫస్ట్, బిఎస్సి బోటనీ విభాగమునందు షేక్ మొహసీన్ 85శాతం కాలేజీ ఫస్ట్, బిఎస్సి మ్యాథమెటిక్స్ విభాగము నందు అగర్వాల్ అఖిల 79శాతం తో కాలేజీ ఫస్ట్ సాధించారని తెలిపారు. బీకాం కంప్యూటర్స్ విభాగమునందు తన్నీరు విజయలక్ష్మి 80 పర్సంటేజ్ తో కాలేజీ ఫస్ట్, బిఏ ఎకనామిక్స్ విభాగమనందు చవళం రాజేష్ 68శాతం కాలేజీ ఫస్ట్ సాధించారని తెలిపారు.పై అద్భుత ఫలితాలు సాధించినటువంటి విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక, అధ్యాపకతర సిబ్బందికి కళాశాల కరస్పాండెంట్ సిహెచ్ రామకృష్ణ రావు , కళాశాల డైరెక్టర్ సిహెచ్ భరద్వాజ్ , గాయత్రి విద్యా పరిషత్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్వి ఉషా చంద్రకా, జూనియర్ కళాశాల డీన్ వెంకటేశ్వర్లు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోలిశెట్టి గీతా శ్రీనివాసరావు, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## శ్రీ వివేక డిగ్రీ కాలేజీ లో మెగా జాబ్ మేళాలో 54 మంది ఎంపిక




**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 4:**

కందుకూరు పట్టణంలోని ఓవి రోడ్ నందు ఉన్న ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల వారి శ్రీ వివేక డిగ్రీ కాలేజీలో ఆదివారం టెక్ మహీంద్రా,సదర్లాండ్, టెలి పెర్ఫార్మెన్స్, మొదలగు కంపెనీల వారిచే మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థ ల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ కందుకూరు వంటి గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థినీ, విద్యార్థులకి ఉపాధి అవకాశాలు కల్పించుటకొరకు బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల విద్యార్థులకే కాకుండా కందుకూరు చుట్టుప్రక్కల గ్రామీణ ప్రాంతాల విద్యార్థిని,విద్యార్థులకు నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ జాబ్ మేళాలో డిగ్రీ,బిటెక్ చదివిన విద్యార్థినీ, విద్యార్థులు 156 మంది పాల్గొనగా వారిలో నైపుణ్యత కలిగిన విద్యార్థులను జీడి, హెచ్ ఆర్ రౌండ్స్ నిర్వహించి తద్వారా 54 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు,డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, ఇన్చార్జ్ శ్రీనివాసులు, మహేష్, తదితర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్తలతో సమావేశమైన గరికపాటి వెంకట్





**దర్శి ,పెన్ పవర్ ఆగస్టు4**

దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గరికపాటి వెంకట్ ఆధ్వర్యంలో దర్శి జనసేన పార్టీ కార్యాలయం నందు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి క్రియాశీలక వాలంటీర్లు ఎవరెవరు ఎన్నెన్ని సభ్యత్వాలు చేశారు అనే విషయాలపై చర్చించారు. ఐదు మండలాల నాయకులతో మాట్లాడి జనసేన పార్టీని ప్రతి గ్రామంలో ముందుకు వెళ్లాలని పార్టీ చేరికలు గురించి అలాగే నామినేట్ పదవులు గురించి ఐదు మండలాల నాయకులతో చర్చించడం జరిగింది. నియోజకవర్గంలో ఎక్కడ ఎవరు విభేదాలతో ఉండకూడదని అందరు కలిసికట్టుగా ముందుకు పోయి పార్టీ బలోపేతం చేసేవిధంగా అందరు కష్టపడాలని గరికపాటి వెంకట్ గారు పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు.

## చిరుద్యోగులపై వేధింపులు ఆపాలి

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 4**

సీఐటీయూ ఉలవపాడు, వలేటివారిపాలెం మండల కమిటీ ల సమావేశం ఆదివారం కందుకూరులోని యు.టి.ఎఫ్ ఆఫీసులో కామ్రేడ్ ఎస్. డి గౌస్ భాషా అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలోసీఐటీయూ జిల్లా కమిటీ నాయకులు జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చిరు ఉద్యోగులైన అంగన్వాడీలు, ఆశాలు, మధ్యాహ్న భోజన కార్మికులు, స్కూల్ స్వీపర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల పై గ్రామస్థాయిలో వేధింపులు జరుగుతున్నాయని వీటిపై జిల్లా అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొనితక్షణమే ఆపాలనికోరారు.రాష్ట్రస్థాయిలో మంత్రులు, ఉన్నతాధికారులు మా ప్రభుత్వంలో వేధింపులు ఉండవని ఒకవైపు చెబుతూ, రెండో వైపున క్రింది స్థాయిలో జరుగుతున్న వేధింపులు పై మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. వేధింపులు ఆపకపోతే సిఐటియు ఆధ్వర్యంలో చిరుద్యోగులందరినీ సమీకరించి ఉద్యమించక తప్పదని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సీఐటీయూ వలేటివారిపాలెం మండల కార్యదర్శి సాదు చెన్నకేశవులు,అంగన్వాడి యూనియన్ జిల్లా ఆఫీస్ బేరర్ వాకా.లతా రెడ్డి,(ఉలవపాడు ప్రాజెక్టు )ఆశా వర్కర్స్ యూనియన్ వలేటివారిపాలెం పీహెచ్ సి లీడర్ ఎస్. కే నూర్జహాన్, పి టి పి స్టాఫ్




అండ్ యూనియన్(సీఐటీయూ) మాజీ కార్యదర్శి చిమటా శ్రీను వాసులు, భవననిర్మాణ కార్మిక సంఘం వలేటివారిపాలెం మండల కార్యదర్శి నక్కా కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు దువ్వూరి జాన్,గడ్డం చంద్రకుమారి,లక్ష్మీ రాజ్యం, కే రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఒకటో తేదీన జీతాలు వేయడం హర్షణీయం

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 4**

పెన్షనర్ల కార్యాలయంలో పెన్షనర్ల సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శ్రీ ఆర్ వెంకటేశ్వర్లు(ఆర్ వి) మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒకటి రెండు తారీకుల్లోనే పెన్షన్లు, జీతాలు వేయడం పట్ల హర్షం వెలిబుచ్చారు. అదేవిధంగా గత ఐదు సంవత్సరాలుగా చెల్లించని అనేక డి ఏ బకాయిలు భవిష్యత్తు నెలల్లో చెల్లించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. విశ్రాంత ఉద్యోగులకు ఈ హెచ్ ఎస్ క్యాష్ లెస్ సౌకర్యాన్ని ఆసుపత్రులు అనుమతించడం లేదని అందువలన ఆ కార్డులు నిరుపయోగంగా మారాయని కొత్త ప్రభుత్వం వీటి విశ్రాంత ఉద్యోగులకు ఉపయోగ పడేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. బుద్ధ సమాజం ప్రతినిధులు గాండ్ల హరి ప్రసాద్ నేత్రదానం అవయవదానం గురించి వివరించారు. మరణించిన తర్వాత చేసే నేత్రదానం వల్ల నలుగురికి కంటి చూపు లభిస్తుందని, ప్రమాదాల్లో బ్రెయిన్ డెడ్ అయినవారు వారి కుటుంబ సభ్యులు అవయవ దానం చేసి అనేకమందికి ప్రాణదానం చేయాలని కోరారు. ఇప్పటికే పెద్ద పెద్ద పట్టణాల్లో అనేకమంది ఈ అవయవ దానాల్లో ముందుకు వచ్చి అనేకమందికి ప్రాణదానం కల్పిస్తున్నారని తెలిపారు. అవయవ దానం నేత్రదానం ప్రాముఖ్యతను వివరించారు. అనేకమంది సభ్యులు తమ నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిమ్మిరి నరసింహం, ఇంటూరి మాల్యాద్రి, చెన్నయ్య, కృష్ణారావు, శ్రీనివాసులు, గణపతిరాజు, శేషగిరిరావు లు పాల్గొన్నారు.



# రెండు పేకాట శిబిరాలపై ఆకస్మిక దాడులు

**12 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు -7190 రూపాయలు స్వాధీనం.**

**ఎర్రపల్లె పొలాల్లో దంపింగ్ యార్డ్ లో పేకాట ఆడుతున్న ఆరు మంది. 5890 రూపాయలు స్వాధీనం**

**తాటిచెర్ల మోటు సమీపంలోని ఒక భవనంలో పేకాట శిబిరం పై దాడి**

**పోలీసుల అదుపులో ఆరు మంది. 1300 నగదు స్వాధీనం**





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 4**

కొమరోలు మండలం లోని వేర్వేరు ప్రాంతాలలో నిర్వహిస్తున్న పేకాట శిబిరాలపై కొమరోలు పోలీసులు ఆదివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు ఆ సందర్భంగా రెండు పేకాట శిబిరాలలో పేకాట ఆడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 719 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లుగా కొమరోలు ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు. కొమరోలు మండలం బ్రాహ్మణపల్లి పంచాయతీలోని ఎర్రబల్లి పొలాలలోని డంపింగ్ యార్డులో పేకాట ఆడుతున్న శిబిరంపై పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు.ఆ సందర్భంగా పేకాట ఆడుతున్న ఆరు మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 5,890 రూపాయలను స్వాధీనం చేసుకున్నారు.అలాగే తాటిచెర్ల మోటు సమీపంలోని ఒక భవనంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై కొమరోలు పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు.ఆ సందర్భంగా అక్కడ పేకాట ఆడుతున్న ఆరు మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 1,300 స్వాధీనం చేసుకున్నామని ఎస్సై తెలిపారు.పేకాట శిబిరాలపై దాడి చేసిన సంఘటనల్లో ఎస్సై మధుసూదన్ రావు, ఏఎస్ఐ పవన్ కుమార్ తో పాటు కానిస్టేబుళ్లు నరేష్ ,నాగేశ్వరరావు, ప్రసాద్, ఏడుకొండలు, హోంగార్డులు వెంకటేశ్వర్లు సుభాని తదితరులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి





**పలమనేరు ఆగస్టు 04, (పెన్ పవర్)**

నియోజకవర్గం పరిధి గంగవరం మండలంలోని శ్రీచౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయ జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి.ఈ ఉత్సవాలకు పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమాలలో వారు పాల్గొని అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు వారిని ఘనంగా స్వాగతం తెలియజేయడంతో పాటు పూజల అనంతరం ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమర్నాద్ రెడ్డి మాట్లాడుతూ...ఆ అమ్మవారి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని, సకాలంలో వర్షాలు విరివిగా కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో అన్ని రంగాలలో రాణించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు పట్టణ నాయకులు ఆర్వీ బాలాజీ, ఆర్.బి.సి కుట్టి, గిరిబాబు,లోకేష్, వెంకట్రమణ, సుదర్శన్, విజయ్, మురళీ, మోహన్ తదితరులు ఉన్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**ఏర్పాట్లను పర్యవేక్షించిన బెల్లంకొండ అధినేతలు**





**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 4**

మండలంలోని కంబాలపాడు గ్రామంలో వేంచేసి ఉన్న అంకాల పరమేశ్వరి ఆలయానికి ఆదివారం నాడు భక్తులు పోటెత్తారు ఎంతో విశిష్టత కలిగిన ఆదివారం నాడు అంకాల పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు చీమకుర్తి పట్టణానికి చెందిన యువ వ్యాపారవేత్త చింతల భరత్ ఉభయదారునిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు అలాగే భక్తులకు అన్నదాన సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు అంకాల పరమేశ్వరి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఏర్పాట్లను బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు బెల్లంకొండ శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతులు పర్య వీక్షించి, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు.

## ప్రచారంతో కాలక్షేపం చేసిన ప్రభుత్వానికి..

# పనిచేసే ప్రభుత్వానికి తేడా ఇదే

**కూటమి ప్రభుత్వంలో**

**మున్సిపాలిటీలకు మంచిరోజులు**

**జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర**

**కో-కన్వీనర్ పెంటేల బాలాజి**



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 04**

ప్రజా సమస్యల పరిష్కారంలో ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం అంతులేని నిర్లక్ష్యాన్ని ప్రదర్శించి మున్సిపాలిటీల్లో కనీసం మౌలిక వసతులను విస్మరిస్తే, కూటమి ప్రభుత్వం కొలువుదీరిన 45 రోజుల వ్యవధిలో పట్టణాల అభివృద్ధికి బాటలు వేస్తోందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. ఆదివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ మున్సిపాలిటీలలో కాల్వల్లో పూడిక తీత పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 106 పురపాలికలకు రూ.50 కోట్లు నిధులు కేటాయించారని వెల్లడించారు. పనిచేసే ప్రభుత్వానికి , ప్రచారంతో కాలక్షేపం చేసిన ప్రభుత్వానికి ఉన్న తేడా ఇదని తెలిపారు.

**వైసీపీ పాలనలో మున్సిపాలిటీలు అధ్వాన్నం...:** వైసీపీ హయాంలో ఐదేళ్లలో పురపాలికల్లో పూడికతీతకు ఎక్కడా రూపాయి ఇవ్వలేదని పేర్కొన్నారు. డ్రెయిన్లో సిల్టు తీయకపో వడంతోనే వర్షం వచ్చినపు డు రోడ్లపైకి మురుగునీరు పారేవని, ప్రతి మున్సిపాలిటీల్లో రోడ్లు చెరువులను తలపింపచేసేవని వెల్లడించారు. ఈ క్రమంలో రోగాలు ప్రబలాయన్నారు. గత పాలకులు మున్సిపాలిటీలో కనీస మౌలిక వసతుల కల్పనను కూడా విస్మరించారని వెల్లడించారు. సక్రమంగా తాగునీరు సరఫరా చేయలేదని, వీధి దీపాల ఏర్పాటుకు కూడా నిధులు లేక నిలిచిపోయాయాని, పారిశధ్యం అడుగంటిందని ఆరోపించారు. పట్టణాభివృద్దిని పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. వర్షాలు కురిసిన సమయంలో పట్టణాల్లో పరిస్థితి మరింతగా దిగజారేదని గుర్తు చేశారు.

**పురపాలికలకు మంచి రోజులు...:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపాలిటీల అభివృద్ధికి చర్యలు ప్రారంభించిందన్నారు. ముందుగా వర్షాకాలంలో కాల్వల్లో పూడిత తీత పనులను ప్రారంభించటానికి నిధులు జమచేశారని వెల్లడించారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీలు అన్ని రంగాల్లో చెందనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## చెట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పరిటాల సురేష్



**కురిచేడు, పెన్ పవర్ ఆగస్టు 4**

టీడీపీ ప్రకాశం మాజీ లీగల్ సెల్ అధ్యక్షుడు పరిటాల సురేష్ మొక్కలు పంపిణీ కార్ర్యమము చేశారు. ఈ సంధ్భంగా,మాజీ మండల అధ్యక్షుడు షైక్ మస్తాన్ వలీ మాట్లాడుతూ చెట్లు ప్రగతి కి మెట్లు అని,కాలుష్య నివారణకు ఎంతో ఉపయోగం అని అన్నారు. వర్షాలు సక్రమంగా పడాలి అంటే,మొక్కలు నాటడంఎంతో అవసరం అన్నారు. పరిటాల సురేష్ మాట్లాడుతు, మొక్కలు వలన,ప్రకృతి సమతుల్యత మరియు చల్ల గాలి వస్తాయి అని అలాగే మనకు ఎన్నో ఔషధ గుణాలు కూడా వస్తాయి అన్నారు.ఈ కార్యక్రమము గొట్టిపాటి వెంకటేశ్వర్లు, మోషే,కాశీ,వసంత , సుబ్బారెడ్డి,మొదలగు వారు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కావ్యకృష్ణారెడ్డిని ఆహ్వానించిన తటవర్తి రమేష్



**కావలి పెన్ పవర్ ఆగస్టు 4**

కావలి పట్టణంలో ఇటీవల ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షునిగా ఎన్నికైన తట్టువర్తి రమేష్ ఆగస్టు 18వ తేదీన పట్టణంలోని బృందావనం కాలనీలో జరిగే మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార నికి ముఖ్య అతిథిగా కావలి నియోజకవర్గం శాసనసభ్యులు రమేష్ మర్యాదపూర్వకంగా ఆదివారం ఆహ్వానించారు.

# కమ్యూనిస్టు పార్టీని వార్డు స్థాయి నుండి బలోపేతం చేయాలి

**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో**

**పోటీకి సిద్ధంగా ఉండాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ**



**పెన్ పవర్ పామూరు ఆగస్టు 4**

వార్డు స్థాయి నుండి భారత కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సంసిద్ధులై ఉండాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక గుజ్జుల ఎల్లమందరెడ్డి భవన్ లో పాలపర్తి మస్తాన్ రావు అధ్యక్షత న జరిగిన మండల సమితి సమావేశమునకు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను గుర్తించి ప్రజా ఉద్యమాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బహిష్కరించుకోగలగాలన్నారు. ఉత్తరాది రాష్ట్రాలలో బిజెపికి ఆదరణ తగ్గుతున్నదన్నారు. దక్షిణాది రాష్ట్రాలలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి తమ బలాన్ని పెంచుకునేందుకు బిజెపి చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టాల్సిన అవసరం కమ్యూనిస్టులపై ఎంతైనా ఉందన్నారు. ఆర్ఎస్ఎస్, బజరంగదళ్, విశ్వహిందూ పరిషత్ సంస్థల విశ్వరూపాలు ను యువతకు వివరించి అటువైపు పయనించకుండా నివారింపజేయాల్సిన అవసరం ఉందన్నారు. 2025 డిసెంబర్ 25 కి భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరములు అవుతున్న సందర్భముగా దేశ వ్యాప్తంగా ఉత్సవాలను పెద్ద ఎత్తున జరుపుకునేందుకు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగు కవాత్ కు శిక్షణ పొందిన వాలంటీర్లు అన్ని మండలాల నుండి హాజరు కావాల్సి ఉందన్నారు. ఇప్పటినుండే అందుకు తగిన శిక్షణ కార్యక్రమాలను నిర్వహించుకోవాల్సి ఉందన్నారు. విద్యార్థి యువజన కార్మిక సంఘాలను నిర్మించుకొని తద్వారా కమ్యూనిస్టు పార్టీని ఆకర్షింప చేసేందుకు ప్రణాళికలను రూపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క సభ్యుడు పార్టీ కోసం రోజుకు ఒక గంట అయినా సమయాన్ని వెచ్చించాలన్నారు. పెడదారి పడుతున్న విద్యార్థి, యువజనలను ఆకర్షింప చేసే విధంగా పార్టీ కార్యక్రమాలను రూపొందించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై ఉద్యమాలను చేసినప్పుడే పార్టీ బలోపేతం అవుతుందని అందుకు తగినట్లుగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ సుబ్బా నాయడుని కలసిన టీడీపి మండల పార్టీ అధ్యక్షులు



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 04**

రూరల్ సీఐ గా నూతనంగా నియమితులైన బి.సుబ్బానాయుడు ని చిలకలూరిపేట రూరల్, నాదెండ్ల, యడ్లపాడు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అయిన జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంత పరిధిలో నెలకొన్న పలు సమస్యల మీద సీఐ సుబ్బానాయుడు కి వివరించారు . రూరల్ పరిధిలో ఎటువంటి శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యలు లేకుండా చూడాలి అని కోరారు. అలానే నియోజకవర్గ పరిధిలో వున్న పలు సమస్యలు వివరించి వాటిని తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

# మీడియా ప్రతినిధులు వాస్తవాలను మాత్రమే ప్రజలకు తెలపాలి - రేపల్లె డీఎస్పీ మురళీకృష్ణ

**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 4**

పత్రికా ప్రతినిధులు(ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్) సమాజంలో జరిగే వాస్తవాలను మాత్రమే ప్రజలకు తెలియజేయాలని, అలా కాక వాటిని వక్రీకరించి ప్రజలకు తెలియపరచడం చట్ట విరుద్ధమని రేపల్లె డీఎస్పీ మురళీకృష్ణ తెలిపారు.ఆదివారం భట్టిప్రోలు పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా పై వేమూరు నియోజకవర్గం యువజన శ్రామిక రైతు పార్టీ ఇన్చార్జి వరికూటి అశోక బాబు చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల వారిరువురూ చర్చా వేదిక ఏర్పాటు చేసి చర్చించేందుకు శనివారం సమాయ త్తమయ్యారన్నారు.ఈ నేపథ్యంలో పోలీస్ 30 యాక్ట్ ను అమలు



జరిపి చర్చా వేదికకు అనుమతి నిరాకరించి గ్రామంలోని పలు ప్రాంతాల్లో పోలీస్ పి కెట్లు ఏర్పాటు చేశామన్నారు.ఈ సందర్భంగా కొంతమంది పత్రిక ప్రతినిధి వాస్తవాన్ని వక్రీకరించి మరో రకంగా వార్త వ్రాయడం జరిగిందన్నారు. మరికొందరు పత్రికా ప్రతినిధులు దీనికి సంబంధించిన విషయాలను భట్టిప్రోలు ఎస్సైని వివరణ కోరడం జరిగిందని వారు రాసినది సహేతుకంగానే ఉన్నదని డీఎస్పీ తెలిపారు.దీనిపై వక్రీకరించి వ్రాసిన పత్రిక ప్రతినిధి సరైన వివరణ తిరిగి వ్రాయాలని,లే నిపక్షంలో ఆపత్రిక ప్రతినిధిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో చుండూరు సిఐ సిహెచ్ శ్రీనివాసరావు, భట్టిప్రోలు ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కొరుప్రోలుకు తారురోడ్డు

నిర్మాణానికి యుద్ధప్రాతిపదికన సర్వే

రోడ్డు నిర్మాణానికి సర్వే చేస్తున్న సిబ్బంది



**రోలుగుంట, పెన్ పవర్, ఆగస్టు 4**

అధికార యంత్రాంగాన్ని కదిలించిన '3 కి.మీ. డోలీమోత' కథనంతో కొరుప్రోలు ఆదివాసీ గిరిజనుల కోరిక నెరవేరనుంది. పాలకులు స్పందించి తక్షణ రహదారి అవసరమని భావించి యుద్ధప్రాతిపదికన సర్వేకు శ్రీకారం చుట్టారు. తక్షణమే నివేదిక అందజేయాలని సీఎంఓ నుంచి కలెక్టర్‌కు ఆదేశాలు రావడంతో.. పంచాయతీరాజ్ అధికారులు, సిబ్బంది సర్వే పనులను ముమ్మరం చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛను కోసం కొరుప్రోలు నుంచి డోలీలో పంచాయతీ కార్యాలయానికి వచ్చిన ఘటనపై 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి డీఆర్‌డీఏ పీడీ శచీదేవి ఎం.కె.పట్నం నుంచి 3 కి.మీ. కాలినడకన కొరుప్రోలు చేరుకుని శుక్రవారం విచారణ నిర్వహించిన విషయం తెలిసిందే. చాలాకాలంగా రోడ్డు సదుపాయం కల్పించాలని వినతులు అందజేస్తున్నప్పటికీ పాలకులు పట్టించుకోకపోవడం, పింఛను తీసుకునేందుకు పంచాయతీ కార్యాలయానికి రావాలని వీఆర్వో చెప్పడంతో డోలీలో ఎం.కె.పట్నం రావాల్సి వచ్చిందని లబ్ధిదారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎం.కె.పట్నం నుంచి కొరుప్రోలు వరకు సుమారు 3.5 కి.మీ. రహదారి నిర్మాణానికి శనివారం సర్వే చేశారు.

# పలు రైళ్ల రీ షెడ్యూల్

**రైల్వేస్టేషన్, పెన్ పవర్, ఆగస్టు 4**

లింక్ రైళ్లు ఆలస్యంగా నడుస్తుండడంతో పలు రైళ్ల బయలుదేరే సమయాలను మార్పు చేసినట్లు(రీ షెడ్యూల్) వాల్తేరు సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. హౌవ్‌డా–తిరుపతి (20889) హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 3న మధ్యాహ్నం 12.40 గంటలకు బదులు 3.20గంటలు ఆలస్యంగా మధ్యాహ్నం 3గంటలకు బయలుదేరింది. అదేవిధంగా షాలిమార్–చెన్నై సెంట్రల్(12841) కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 3న మధ్యాహ్నం 3.20గంటలకు బదులు 3గంటలు ఆలస్యంగా, సాయంత్రం 6.20గంటలకు.., హౌవ్‌డా–ఎర్నాకులం(22877) అంత్యోదయ ఎక్స్‌ప్రెస్ ఈనెల 3న మధ్యాహ్నం 2.55 గంటలకు బదులు 9.20గంటలు ఆలస్యంగా 4వతేదీ తొలి గంటలో 12.15 గంటలకు.., చెన్నై సెంట్రల్–షాలిమార్(12842) కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 3న ఉదయం 7గంటలకు బదులు 7.30గంటలు ఆలస్యంగా మధ్యాహ్నం 2.30గంటలకు బయలుదేరేలా మార్పు చేశారు.

# ఆత్మకూరు పూర్వ వైభవానికి కృషి

## పలు అభివృద్ధి పనులకు రూ. 12.80 కోట్లు మంజూరు

## రూ. 9.04 కోట్ల అమృత్ నిధులతో ఆత్మకూరు ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రణాళిక

## రోడ్లు, డ్రెయిన్ల మరమ్మతులు, నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

## ఆత్మకూరుకు బీసీ బాలికల గురుకుల పాఠశాల మంజూరు

## మంత్రి ఆనం రామనారాయణరెడ్డి









**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు ఆగస్టు 4**

ఆత్మకూరు పూర్వ వైభవానికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలో మంత్రి పర్యటించారు. తొలుత మున్సిపల్ తాగునీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆర్ అండ్ బి అతిథి గృహంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో ఆత్మకూరు అభివృద్ధికి చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఆత్మకూరుకు పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. సుమారు 10 ఏళ్ల అనంతరం తన హయాంలో ఆత్మకూరును మున్సిపాలిటీగా మార్చి, మంజూరు చేసిన మున్సిపల్ కార్యాలయంలో మంత్రి హోదాలో సమీక్ష నిర్వహించడం చాలా ఆనందం... గొప్ప మధురానుభూతిగా ఉందన్నారు.

తన హయాంలో ఆత్మకూరు పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు సుమారు 100 కోట్లతో తాగునీటి ప్రాజెక్టును నిర్మించి ప్రతిరోజు మంచినీటిని సరఫరా చేసామని, గత పాలకుల నిర్లక్ష్యంతో ప్రస్తుతం రెండు రోజులకు కూడా నీళ్లు ఇవ్వలేకపోతున్నట్లు మంత్రి చెప్పారు. తాగునీటి ఎద్దడి లేకుండా ప్రతిరోజు నీటిని సరఫరా చేసేలా రూ.9.04 కోట్ల అమృత్ నిధులతో తాగునీటి పథకం అభివృద్ధి పనులు త్వరలోనే మొదలు పెడుతున్నట్లు మంత్రి చెప్పారు. దీనికి సంబంధించి ఇంజనీరింగ్ అధికారులకు కూడా ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి చెప్పారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ చొరవతో ఆత్మకూరు పట్టణంలో డ్రెయిన్లలో పూడికతీత పనులకు రూ. 22.81 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. అలాగే మురుగు నీటిని శుభ్రం చేసేందుకు ఐదు సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల నిర్మాణానికి రూ. 3.18 కోట్లు మంజూరైనట్లు మంత్రి చెప్పారు. మొత్తం రూ. 12.80 కోట్ల రూపాయలతో ఆత్మకూరులో అభివృద్ధి పనులను త్వరలోనే మొదలుపెట్టేందుకు ప్రణాళిక రూపొందించినట్లు మంత్రి వివరించారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తామన్నారు. ఆత్మకూరులో నెల్లూరు పాలెం, ఆంజనేయ స్వామి గుడి నుంచి ఆత్మకూరు పట్టణంలోకి వచ్చే రెండు ప్రధాన రహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టమన్నారు.

ఆంజనేయ స్వామి గుడి నుంచి పట్టణంలోకి వచ్చే రహదారి వద్ద మహిళలు వాకింగ్ చేసుకునేందుకు వీలుగా వాకింగ్ ట్రాక్, డివైడర్లు, సెంటర్ లైటింగ్ తో అభివృద్ధి చేస్తామన్నారు. ఆత్మకూరు ప్రజలందరూ ఆనందపడేలా ఆత్మకూరులో నాలుగు లైన్ల రహదారి విస్తరణకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించి ఆర్ అండ్ బి, రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టనున్నట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న సంగంకు సంబంధించిన ఐటిఐను త్వరలోనే సంగంలోనే ఏర్పాటు చేసేందుకు కొందరు దాతలు భవనాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారని, ఆ మేరకు సంగంలోనే ఐటిఐ కళాశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. నిధుల మంజూరుకు సంబంధించి రాష్ట్రస్థాయిలో ఏ చిన్న అవకాశం ఉన్నా ఆ అవకాశాన్ని ఆత్మకూరు అభివృద్ధి కోసమే వినియోగించడం ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి వివరించారు. ఆత్మకూరు తాలూకా ఆఫీసు, ఆర్డీవో కార్యాలయం నిర్మాణ పనులను పూర్తిస్థాయిలో చేపట్టి ప్రారంభిస్తామని చెప్పారు. ఆత్మకూరు పట్టణ అభివృద్ధే లక్ష్యంగా మున్సిపాలిటీ అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు చేపట్టాలని సూచించారు. వెజిటేబుల్ మార్కెట్, ఫిష్ మార్కెట్, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లను వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.

**ఆత్మకూరుకు బీసీ బాలికల గురుకుల పాఠశాల మంజూరు...**

ఆత్మకూరుకు బీసీ బాలికల గురుకుల పాఠశాల మంజూరైనట్లు మంత్రి వెల్లడించారు. ఇందుకు సంబంధించి రాష్ట్రస్థాయి అధికారులతో కూడా మాట్లాడినట్లు మంత్రి చెప్పారు. ఈ ఏడాది నుంచే ఆత్మకూరులోని ఏపీ గురుకుల పాఠశాల రెండవ ఫ్లోర్లో తాత్కాలికంగా బీసీ గురుకుల పాఠశాలను నిర్వహించనున్నట్లు మంత్రి చెప్పారు. ఇప్పటికే ప్రిన్సిపాల్ ను కూడా నియమించినట్లు చెప్పారు. అడ్మిషన్లు ప్రారంభం కాగానే టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ను నియమించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి చెప్పారు. ప్రస్తుతం ఐదవ తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు తరగతికి 40 మంది చొప్పున 160 మంది విద్యార్థులతో తరగతులు ప్రారంభిస్తామని, క్రమంగా ఇంటర్మీడియట్ వరకు విద్యా బోధన జరుగుతుందన్నారు. బీసీ గురుకుల పాఠశాల ఏర్పాటుకు సంబంధించి ఆత్మకూరులోని ఏపీ గురుకుల పాఠశాలలోని భవనాలను మంత్రి పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులు తమ కంప్యూటర్లు అందించాలని, సీబీఎస్ఈ సిలబస్ బోధించేందుకు ఉపాధ్యాయులను నియమించాలని, కాంపౌండ్ వాల్ నిర్మించాలని మంత్రిని కోరారు. ఈ విషయాలపై మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే చర్యలు చేపడతామని చెప్పారు.

**కొలగాని రామయ్య చౌల్ట్రీ ఆక్రమణలపై చర్యలు.....**

ఆత్మకూరు నడిబొడ్డులో ఉన్న కొలగాని రామయ్య చౌల్ట్రీని కొందరు కబ్జా చేసి దుకాణాలు, మిద్దెలు, ఇల్లు నిర్మించి ఉన్నారని, వీటి తొలగింపునకు చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి చెప్పారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న ఈ చౌల్ట్రీకి సంబంధించి రికార్డులను పరిశీలించామని మంత్రి చెప్పారు. ఈ భూమిని ఆక్రమించిన నిజమైన పేదలను గుర్తించి వారికి వేరే ప్రదేశంలో స్థలాలు, ఇల్లు నిర్మించి ఇస్తామని, దుకాణదారులను గుర్తించి వారికి షాపింగ్ రూములు కట్టించి గదులు కేటాయిస్తామని చెప్పారు. అలాగే కొందరు పెద్ద కుటుంబాల వారు ఈ స్థలాలను ఆక్రమించి నిర్మించిన మిద్దెలను తొలగిస్తామని మంత్రి చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో ఆత్మకూరు ఆర్డీవో మధులత, మున్సిపల్ చైర్మన్ వెంకట రమణమ్మ, కమిషనర్ ఫజిలుల్లా, పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ గోపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇన్చార్జి మురళీకృష్ణ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య, పలువురు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు

# డీజే సౌండ్‌లతో డేంజర్

## ధ్వని కాలుష్యంతో ప్రాణాల మీదకు తెచుకుంటున్న ప్రజలు -ధ్వని కాలుష్యంతో పర్యావరణానికి ఎంతో ప్రమాదం

## శబ్ద తరంగాలు భూ ప్రకంపనాలను కూడా మార్చే శక్తి కలిగి ఉంటాయి -పరిమితి కి మించిన ధ్వని ఆరోగ్యానికి కూడా చేటు





**బ్యూరో ప్రకాశం, నెల్లూరు, బాపట్ల పెన్ పవర్, ఆగస్టు 4**

ఇప్పటి కాలంలో ఎక్కడ చూసినా డిజె అంటూ అధిక ధ్వనితో ఏ కార్యక్రమంలో నైనా ప్రధానంగా ఏర్పాటు చేస్తున్నారు. ఇది ఒకస్టేటస్ సింబల్ గా కూడా మారింది అంటే అతిశయోక్తి కాదు. గతంలో మైక్ అంటే రెండు బాకాలు పెట్టుకొని గ్రామాలలో పండగలు, పబ్బాలు చేసుకునే వారు. దీని వలన ఎవరికి ఎటువంటి సమస్య ఉండేది కాదు. అప్పుడు సోషల్ మీడియా కూడా అంత ప్రాచుర్యం పొందలేదు. ఇది గత 2006 సంవత్సరంకు ముందు వరకు మాత్రమే, కానీ తరువాతి కాలంలో కాలానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా అబివృద్ధి వేగంగా జరిగింది. దీనికి తోడు ప్రతి ఒక్కరి చేతిలో ప్రపంచం చూసుకునే విధంగా మానవ మనుగడ సాగుతుంది. కాలంతో పరుగు తీస్తూ యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారు. ఇది ఇలా ఉంటే గ్రామాలలో ఏ కార్యక్రమంలో చూసిన అధిక ధ్వని తో చెవులు పగిలిపోయే శబ్దాలతో పెద్ద పెద్ద స్పీకర్ బాక్సు ఏర్పాటు చేస్తున్నారు. దీని వలన భూ ప్రకంపనలు మారేసంభవించే ప్రమాదం చాలా ఉంది అని పర్యావరణ వేత్తలు చెబుతున్నారు. సాధారణ వినికిడి శక్తి 20 హెడ్జ్ ల నుండి 20 వేల హెడ్జ్ ల వరకు ధ్వనులు మానవుడు వినవచ్చు. దీనిని శ్రవ్య అవది అంటారు. ఇవి సమాజానికి ఎటువంటి హాని కాదు. కానీ అంతకు మించి ధ్వని మానవులు వింటే మానవులకు అనేక రకాల వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉంది అని వైద్యులు సూచిస్తున్నారు. అధిక ధ్వని వినటం వలన గుండె చప్పుడు (కొట్టుకోవడం) లో, శ్వాస సంబంధిత వ్యాధులు,జీర్ణ కోశ సంబంధిత వ్యాధులు శారీరకంగా సంభవిస్తాయి. మానసికంగా కూడా ఒత్తిడికి గురి కావటం, అలసట, నిరాశ, మూర్ఛ తదితర వాటికి లోనౌతారు. అప్పుడు రక్త ప్రసరణ సాధారణం కంటే అధికంగా గాని లేక తక్కువుగా గాని ఉంటుంది. ఈ కారణం వలన రక్త పోటుకు గురిఐ పక్షవాతం లేక గుండె సంబంధిత వ్యాధులు గురి అవుతారనివైద్యులు తెలువుతున్నారు. 20 వేల హెడ్జ్ ల కన్నా ఎక్కువ ధ్వని కేవలం జంతువులు (శునకాలు) మాత్రమే వినగలవు. ఈ ధ్వనులను అతి ధ్వనులు గా పరిగణిస్తారు. అంతే కాకుండా 20 హెడ్జ్ లకన్న తక్కువ ధ్వనులు పర శ్రవ్యాలు అంటారు. ప్రతి కార్యక్రమంలో అధికధ్వనులు ఉండటం వలన యువత లో కొందరు మద్యానికి బానిసలు గా మారి అక్కడ నృత్యం చేస్తున్నారు. మత్తులో గమ్మత్తుగా చిత్తు అవుతున్నారు. ఈ అధిక ధ్వనులు కు దగ్గరగా ఉండి వారు ఏమి చేస్తున్నారో కూడా అర్ధం కాక అయోమయ స్థితి లోకి వెళుతున్నారు. దీనిపై సంబంధిత శాఖ వారు ప్రత్యేక దృష్టి సారించి పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని మానవ మనుగడకు ఇబ్బంది లేని ధ్వనికి సంబంధించి మాత్రమే పరికరాలు వాడే విధంగా చర్యలు చేపట్టాలని పర్యావరణ వేత్తలు కోరుతున్నారు. అంతే కాకుండా డిజే అధిక ధ్వనుల నియంత్రణ చేస్తే పండగలకు యువత మద్యం త్రాగటం తదితర చెడు వ్యాసనాల బారిన పడకుండా కూడా ఆరికట్టవచ్చు అని విశ్లేషకులు చెబుతున్నారు. చందాల రూపంలో వసూలు చేసే ధనం పదిమందికి అన్నం పెట్టటానికి ఉపయోగిస్తే పుణ్యం వస్తుంది అని కొందరి భావన. ఏది ఏమైనా డిజే లను నియంత్రిస్తే కొంత మేర పర్యావరణాన్ని కాపాడిన వారమవుతాం. పర్యావరణ రక్షణ ప్రతి పౌరుడి బాధ్యత... మేలుకో మానవుడా...మేలుకో... పర్యావరణాన్ని కాపాడుకో.. భావి తరాలకు బాసటగా ఉండు. రాబోయే వినాయక చవితి కి తదితర కార్యక్రమాలకు డిజేలపై నియంత్రణ పెట్టి ధ్వని కాలుష్యం నుంచి ప్రజలను కాపాడాలని అధికారులను కోరుతున్నారు.

# ఆపద్బంధువుల మధ్య ఫ్రెండ్షిప్ వేడుకలు జరుపుకోవడం అదృష్టం

## మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు



**చీరాల, ఆగస్టు 04, పెన్ పవర్**

నిరంతరం సేవా కార్య క్రమాలు నిర్వహిస్తూ, అందరికీ ఆపద్బంధువులుగా మారిన, వాకర్స్ అసోసియేషన్, రోటరీ సభ్యుల మధ్య ఫ్రెండ్షిప్ వేడుక లు జరుపుకోవడం, అదృష్టంగా భావిస్తున్నానని, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు ఆనందం వ్యక్తం చేశారు. చీరాల ఎన్. ఆర్. అండ్ పి. యం. హై స్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, హైస్కూల్ గ్రౌండ్స్ నందు, అంతర్జాతీయ స్నేహితు ల దినోత్సవ వేడుకలను ఘనం గా నిర్వహించారు. వాకింగ్ అసోసియేషన్ సభ్యులందరికీ, ఫ్రెండ్ షిప్ బ్యాండ్ లు కట్టి, స్వీ ట్స్ పంచి పెట్టి, అల్పాహార విం దు ఏర్పాటు చేసుకొని, పరస్ప రం ఒకరికి ఒకరు స్నేహితుల ది నోత్సవ శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ముఖ్య అతిథిలుగా మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీని వాసరావు, కౌన్సిలర్లు చీమకుర్తి బాలకృష్ణ, గుంటూరు ప్రభాకర రావు లు హాజరైయ్యారు. వారి కి ఫ్రెండ్ షిప్ బ్యాండ్స్ కట్టి, స్నే హితుల దినోత్సవ శుభాకాంక్ష లను, పరస్పరం తెలియజేసుకు న్నారు. ఈ సందర్భంగా మున్సి పల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాస రావు, హైస్కూల్ గ్రౌండ్ నందు మొక్కలు నాటారు. కార్యక్రమం లో అసోసియేషన్ అధ్యక్షులు పోలుదాసు రామకృష్ణ, సెక్రటరీ చారుగుళ్ళ గురుప్రసాద్, గొడ వర్తి సుదాకరరావు, వలివేటి మురలీకృష్ణ, డి.వి.సురేష్, బది రినాథ్, చింతా రమేష్, తిరుప తిరావు, పూర్ణచంద్రరావు, నా రాయణమూర్తి, వాకర్స్ అసోసి యేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# వంటమాస్టార్లుగా మారిన గిరిజన విద్యాలయం విద్యార్థులు

### తరగతి గదులు వదిలి వంటశాలలో చెమటోడ్చిన విద్యార్థులు

### విద్యార్థులతో 600 చపాతీలు చేయించిన వార్డెన్

### గిరిజన వసతి గృహంలో నిత్యం ఇదే పరిస్థితని విద్యార్థుల ఆవేధన

### చదువుకొవటానికి పంపితే వంటపనులు నేర్పడం ఏమిటని తల్లిదండ్రుల ఆగ్రహం





**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ ఆగస్టు 4**

అసలే నిరుపేద సామాన్యుల కుటుంభాలు గ్రామాలలో విధ్యను అభ్యసించడానికి సరైన వసతులు లేక చదువులను మధ్యలోనే ఆపేసి బాలకార్మికులుగా మారుతున్నా సందర్భాలు,వీటన్నింటిని అధిగమించి ప్రభుత్వం అందిస్తున్న సహాకారంతో గిరిజనవిధ్యాలయంలో చేరి విధ్యబుద్దులు నేర్చుకోవడానికి చేరిన విధ్యార్దులను వంటమాస్టార్లుగా తయారుచేసే విధానం విమర్శలకు తావిస్తుంది.యర్రగొండపాలెం పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల విధ్యాలయంలో వివిధ గ్రామాలనుండి సుమారు300 మంది విధ్యార్దులు చేరి విధ్యను అభ్యసిస్తున్నారు.గత కోన్ని రోజులుగా గురుకుల విధ్యాలయంలో వంట పని చేసేవారు లేకపోవడంతొ విధ్యార్దుల చేత వంటపనులు చేయిస్తున్నట్లు తెలుస్తుంది.ప్రతి ఆదివారం మెనులో చపాతిను చేర్చుడంతో చపాతిపిండిని కలపడం ,చపాతికర్రలతొ చపాతిలు చేయడం,పెనంపైన కాల్చడం విధ్యార్దులవంతయ్యింది. ఇందుకు గాను ప్రతి వారం దాదాపు పదిమంది విధ్యార్దులకు స్డడివర్కులాగ విధ్యాలయం సిబ్బంది కేటాయిస్తున్నారు.

**తరగతి గదులువదిలి వంటశాలలో...:** తరగతిలో పుస్తకాలు చదువుకుంటు భోజన సమయం బెల్లుమ్రోగగానే వంటశాలకు వెళ్ళే విధ్యార్దులు,ఉదయం మొదలు వంటశాలలో వంటపనులలో నిమగ్నం అయ్యేలా చేస్తున్న సిబ్బంది తీరును విధ్యార్దులే తప్పుపడుతున్నారు.ఆదివారం రోజు తమకు చపాతిలు చేయడం గుడ్లు వలవడం ఇతర పనులు చేయడం టైం టేబుల్ గా మారిందని అంటున్నారు.

**వంటమాస్టార్లుగా తయారుచేయడానికా..:** పేదరికంతో చాలిచాలని ఆదాయంతో జీవనం సాగిస్తున్నా తాము,తమ పిల్లలు చదువుకుని అభివృద్ధిలోకి వస్తారని గిరిజన విధ్యాలయంలో చేర్పిస్తే,చదువులను పక్కన పెట్టి వంటమాస్టార్లుగా తయారు చేస్తున్నారని విధ్యార్దుల తల్లిదండ్రులు వాపోతున్నారు.విధ్యాలయంలో ప్రిన్సిపాల్ పర్యవేక్షణ సరిగాలేని కారణంగా వార్డన్ విధ్యార్దులతొ వెట్టిచాకిరి చేయిస్తున్నారని విమర్శ. గిరిజన విధ్యాలయంలో విధ్యార్దులతో వెట్టిచాకిరి చేయిస్తున్న విషయంపై జిల్లా అధికారులు విచారణ జరిపి విధ్యార్దులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

### మతిభ్రమించి మాట్లాడే వారి మాటలకు స్పందించను

# ఇకపై గ్రామాభివృద్ధిపై దృష్టి సారిస్తా!

### -తూనుగుంట్ల సాయిబాబా

**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 4**

ప్రకాశం జిల్లా నుండి ఆరు నెలల క్రితం వేమూరు నియోజకవర్గానికి యువజన శ్రామిక రైతు పార్టీ ఇన్చార్జిగా ప్రాతినిధ్యం వహించడానికివచ్చి, ఇక్కడ స్థానిక విషయాలపై ఏమాత్రం అవగాహన లేకుండా, ఎవరో ఏదో చెబితే విని ఒక ఎమ్మెల్యే క్యాండెట్ గా ఉన్న వ్యక్తి తన స్థాయిని మర్చిపోయి దిగజారి మాట్లాడటం అనేది చాలా శోచనీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా పేర్కొన్నారు. గత నాలుగు రోజులుగా మండల కేంద్రం భట్టిప్రోలులో జరుగుతున్న పలు అసంబద్ధ ఆరోపణలపై ఆదివారం టీడీపీ కార్యాలయం వద్ద సాయిబాబా విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కూడా కాకముందే రాష్ట్రంలో ఏమున్నదో ఏమి లేదో తెలుసుకోకుండానే, అలాగే మండలంలో కూడా తనపై పలు ఆరోపణలు చేస్తూ ఏడుపులు, పెడబొబ్బలు పెడుతున్నారన్నారు. గత ఐదేళ్లుగా ఈ ప్రాంతంలో జరిగిన విషయాలపై ఎటువంటి అవగాహన లేకుండా అశోక్ బాబు ఇష్టాను రీతిగా మాట్లాడడం తగదని, నాపైన నువ్వు చెప్పినంత మాత్రాన ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, నీ విమర్శల వలన వీసమంత కూడా ఊడింది రాలింది ఏమీ లేదన్నారు. గత 40 సంవత్సరాలుగా ఈ నియోజకవర్గంలో, ఈ మండలంలో ప్రజలకు నేనేంటో, నేను అభివృద్ధి కోసం ఎలా పరితపించానో మా ప్రాంత ప్రజలందరికీ తెలుసన్నారు. రాజకీయ లబ్ధి కోసం గుడ్డ కాల్చి మీద వేయడం సరికాదని అన్నారు. తన పార్టీ అధినాయకుడైన జగన్మోహన్ రెడ్డితో 10 వేల ఓట్లతో గెలుస్తానని చెప్పి, పాతికవేల ఓట్లతో ఓడిపోవడంతో అశోకబాబు మైండ్ బ్లాక్ అయిందని, ఇకనుండి అతను చేసే వ్యక్తిగత దూషణలకు తాను స్పందించనని సాయిబాబా పేర్కొన్నారు. ,నీ అవినీతి చిట్టానంతా విప్పడానికి సిద్ధంగా ఉన్నానని, పోలీసులు కారణంగా నీ జాతకం బయట పెట్టలేక పోవడం జరిగిందన్నారు. అసంబద్ధ ఆరోపణలతో అశోకబాబు నాపై వ్యక్తిగతంగా చేసే ఏ ఆరోపణలకు తాను స్పందించేది లేదని సాయిబాబా అన్నారు. తెలుగుదేశం కూటమి పార్టీ పైన, ప్రభుత్వం పైన అవ్వాకులు చవ్వాకులు పేలితే మిన్నకుండేది లేదని హెచ్చరించారు. వ్యక్తిగత ఆరోపణలు చేయడం మానుకుంటే చాలా మంచిదన్నారు. గతంలో ఐదేళ్ళుగా పరిపాలన మీదే ఉందని, నాపై వచ్చినటువంటి ఆరోపణలు ఏది కూడా రుజువు చేయలేక పోయారని సాయిబాబా హేళన చేసారు. మళ్లీ జగన్ రాజ్యం వస్తుందని పగటి కలలు కంటున్నారని, మరో 20 సంవత్సరాలు వరకు అది జరగదు అన్నారు. భట్టిప్రోలు గ్రామపంచాయతీలో రెండు కోట్ల పైగా అవినీతి జరిగిందని, దీనిపైన రాష్ట్ర ఉపముఖ్య మంత్రి, సంబంధిత మంత్రి అయిన పవన్ కళ్యాణ్ దృష్టికి,ఎమ్మెల్యే ఆనందబాబు ద్వారా తీసుకొని వెళ్లడం జరుగుతుందని అన్నారు. అలాగే శనివారం తన ఇంటిదగ్గర పోలీసులకు తనకు జరిగిన విషయాన్ని హైలెట్ చేసి వారికి మాకు దూరం చేయాలనే ఉద్దేశ్యంతో ఫేక్ న్యూస్ కవర్ చేసిన పత్రిక పైన, సంబంధిత విలేకరిపైన తప్పనిసరిగా న్యాయస్థానం కు వెళ్ళదలచామని సాయిబాబా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




# పెన్ పవర్ వార్త కథనంకు భారీ స్పందన

### డెంగ్యూ జ్వరాలపై అప్రమత్తమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు

### అమ్మ వారి శాల సమీపంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు

### పారిశుద్ధ్య పనులు చేపట్టిన పంచాయతీ వారు -దోమల ఉధృతికి ఫాగింగ్ నిర్వహించాలి

**పెన్ పవర్, కంభం ఆగస్టు 4**

కంభం పట్టణం లోని అమ్మవారి శాల సమీపంలో నివాసం ఉంటున్న భరద్వాజ్ 9వ తరగతి ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతూ మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే . ఆదివారం డాక్టర్ కావ్య ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి జ్వరంతో బాధపడుతున్న వారికి ప్రాథమిక చికిత్సలు అందించడం జరిగింది. పరిసరాలు పరిశుభ్రతను కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు పర్యవేక్షించడం జరిగింది. ముందుగానే గుర్తించి ఇలాంటి కార్యక్రమాలు చేపడితే కొందరికైనా ఉపయోగకరంగా ఉంటాయని భావించారు. పరిస్థితులు చేయి దాటినప్పుడే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి సైతం ముందుకు వస్తారు. వాతావరణంలో వచ్చిన మార్పులతో డెంగీ జ్వరాలు అధికమవుతున్నాయి. పేదల పట్ల పర్యవేక్షణ చేయాల్సిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు మరిన్ని మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు . పారిశుద్ధ్య పనుల లోపం దోమల ఉధృతి అధికంగా కనిపిస్తుంది. ఏనాడు ఫాగింగ్ కూడా చేసిన పాపాన పోలేదు. కేవలం కేసులు నమోదవుతున్నా ఆయా శాఖల వారు శ్రద్ధ చూపాల్సిన అవసరం ఎంతో ఉన్నది. అందుబాటులో ఉన్న ప్రైవేటు దవాఖానాలకు పరుగులు తీస్తున్నారు. దోమల ఉధృతితో రోగాలు పెరిగిపోతున్నాయని దోమకాటుకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు జ్వరం దగ్గు జలుబు సమ స్యలు జనాన్ని పట్టిపీడిస్తున్నాయి. వృద్ధులు జ్వరాలనుంచి బయటపడటం లేదు. దోమకాటు వల్లే రోగాలు వస్తు న్నాయని పలువురు అభిప్రాయపడుతు న్నారు. ఇప్పటికైనా పరిసర ప్రాంతాలు పరిశుభ్రతపై దృష్టి సారించాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మస్తాన్ వలీ సచివాలయ సెక్రెటరీ ఖాదర భాష ఈఓఆర్డి విజయలక్ష్మి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది నాగేశ్వరరావు సబ్ యూనిట్ అధికారి రంగస్వామి రెడ్డి పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.









### మహిళలకు ఉచిత

# బస్సు ప్రయాణం...?

### అధ్యయనం చేస్తున్న అధికారులు

### 15 నుంచి అమల్లోకి వచ్చే అవకాశం

### కూటమి ప్రభుత్వం అమలుకు శ్రీకారం







**బ్యూరో ప్రకాశం, నెల్లూరు, బాపట్ల పెన్ పవర్, ఆగస్టు 4**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన విధంగా మహిళలకు ఏపీయస్ ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించే విధంగా త్వరలో శ్రీకారం చుట్టనుంది. ఈ అమలును ఈ నెల ఆగస్టు 15వ తేదీ నుంచి అమలు పరిచే విధంగా సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో ఒక్కొక్కటిగా అమలు పరుస్తున్న ఈప్రభుత్వం త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కూడా అధికారకంగా ప్రకటించబోనుంది. అయితే ఇప్పటికే కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలలో అక్కడ పరిపాలనలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణాన్ని ఇప్పటికే అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే రెండు రాష్ట్రాలకి అతీతంగా ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రత్యేక తరహాలో చేపించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేయడానికి సిద్ధంగా ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇందులో ప్రధానంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నవారికి ఉచితంగా ప్రయాణంచేందుకు బస్సు పాసులు ఇవ్వాలని యోచిస్తున్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల మందికి పైగా హిమోఫిలియా, లెప్రసీ, లివర్, పక్షవాతం, కిడ్నీ, గుండె జబ్బులు వంటి దీర్ఘవ్యాధులతో బాధపడుతున్న వారికి ఈ అవకాశాలు కల్పించేందుకు యోచిస్తున్నట్టు తెలుస్తోంది.తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతూ ప్రభుత్వం నుంచి పెన్షన్లు పొందుతున్న వారి సైతం చంద్రబాబు ప్రభుత్వం ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణించే కల్పించే దిశగా కసరత్తు చేస్తుందని తెలుస్తోంది. వీరిలో ప్రధానంగా కిడ్నీ వ్యాధిగ్రస్థులకు నెలకు రెండు సార్లు ఆసుపత్రికి వెళ్ళవల్సి ఉన్న దృష్ట్యా వారితో పాటు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు ఎవరైతే ఉంటారో అటువంటి వారికి ఇటువంటి సేవలు అందే విధంగా ప్రభుత్వం ద్వారా అధికారులు అధ్యయనం చేస్తున్నారు. ఇటువంటి పలు ఇబ్బందులను తొలగించడం కోసం ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం పై ఆలోచిస్తోంది.ఇదిలా ఉండగా విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రధాన నగరాలలో సైతం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చేయడానికి అవకాశం కల్పిస్తే ప్రభుత్వంపై నెలకు 250 నుంచి 350 కోట్ల రూపాయలు భారం పడుతున్నట్లుగా అధికారుల నివేధిక ద్వారా వెల్లడించినట్లుగా సమాచారం. అయితే ఈ పథకం అమలు జరుగుతున్న కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలకు అధికారులు వెళ్ళి ఇప్పటికే అధ్యాయనం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో ఒక్క రోజులో ప్రయాణించేవారి సంఖ్య 40 నుంచి 50 లక్షలుగా ఉండగా వీరిలో 15 నుంచి 20 లక్షల వరకు మహిళలు ఉంటారని అంచనా. బస్సుల అమలుపై అధ్యాయనం కాగా ఉచిత బస్సు ప్రవేశపెట్టే వాటిలో ఏ తరహాలో ఏ విధి విధానాలలో అమలు చేయాలని, ఎటువంటి బస్సులలో ఉచిత ప్రయాణాలు కల్పించాలనే పలు అంశాలపై అధ్యాయనంలో వెలుగులోకి వచ్చిన విధంగా ఎక్స్ ప్రెస్ బస్సులు, పల్లె వెలుగు, బస్సులతో పాటు విశాఖపట్నం, విజయవాడలో తిరుగుతున్న సిటీ బస్సులలో కూడా వీరికి ఉచిత రవాణా కల్పించాలన్న విషయంపై పూర్తి స్థాయిలో మరో నాలుగోదురోజులలో ప్రభుత్వానికి నివేదిక అందనుంది. ఈ సదుపాయాన్ని ఊహించని విధంగా అమలు చేయడానికి అన్ని సన్నాహాలు పూర్తి చేసుకుని ఎవరికీ తెలియని విధంగా ఒక్కసారిగా రాష్ట్ర మహిళలకు వరంగా ప్రకటించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది.